ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 322 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పీసీ ఘోష్ కమిషన్ విచారణలో ఆసక్తికర సంఘటన



## తెలంగాణ రైజింగ్ ను ఎవరూ అడ్డుకోలేరు







### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**
ప్రపంచ దేశాలతోనే పోటీ పడుతున్న తెలంగాణ రైజింగ్ ను ఎవరూ అడ్డుకోలేరని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్ గా

## సీఎం రేవంత్‌తో ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు భేటీ..



**హైదరాబాద్, ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**

దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. తెలంగాణలోని వివిధ ప్రాజెక్టులపై దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయికు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హెూటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుందని%%. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం

### రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి, ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**
:గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచెత్తడంతో, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తోందని

## నీటి కేటాయింపులపై కేఆర్ఎంబీ కీలక సూచనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**
కృష్ణానది యాజమాన్య బోరు సమావేశం ఇవాళ(గురువారం) జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. శ్రీశైలం నాగార్జునసాగర్లలో ఉన్న నీటిని రెండు తెలుగు రాష్ట్రాలు వివాదాలు లేకుండా సామరస్య పూర్వకంగా పంచుకోవాలని బోర్డు దిశా నిర్దేశం చేసింది. మొదటగా తాగునీటి అవసరాలకు ప్రయారిటీ ఇవ్వాలని రెండు రాష్ట్రాలకు బోర్డు సూచించింది. పంటల సాగు కీలక దశలో ఉన్నందున.. అవసరానికి అనుగుణంగా వృథా కాకుండా నీటిని వాడుకోవాలని తెలిపింది. ఎవరికి ఎంత




## జగన్‌తో కుమ్మక్కై..తెలంగాణకు అన్యాయం చేశారు..

### హరీష్‌రావుపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**
మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్ధాలు, గోబెల్స్ ప్రచారమేనని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ద్వారా 30 టీఎంసీల నీళ్లు వచ్చేవని.. కానీ బీఆర్ఎస్ హయాంలో పనులు పూర్తి చేయకుండా వదిలిపెట్టారని మండిపడ్డారు. ఆ పనులు పూర్తి చేసి ఉంటే నల్గొండలో నాలుగు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్నిఅందరికీ



## గాంధీభవన్‌లో ఇకపై కనిపించని ఫ్లెక్సీలు, బ్యానర్లు



## ఆ విషయంలో కేంద్రం బాధ్యత వహించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట జిల్లా:**
పట్టభద్రులు అందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఇవాళ(గురు వారం) హుస్నాబాద్ టౌన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి



## సింగరేణి బొగ్గు ధర తగ్గించండి

-పరిశ్రమల యాజమాన్యాలు వినతి
-సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం
-తమపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే
-సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు
-సింగరేణి సీఎండీ బలరామ్ కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి




**హైదరాబాద్, ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**
బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై

# తెలంగాణ రైజింగ్ ను ఎవరూ అడ్డుకోలేరు

నిలిచామని తెలిపారహైదరాబాద్ లో ఏర్పాటు చేసిన హెచ్ సీఎల్ కేఆర్ సీ క్యాంపస్ ను ఆయన నేడు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ లో హెచ్ సీఎల్ కేఆర్ సీ క్యాంపస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిరోజూ తాము బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంఓయూల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోందని తెలిపారు.
మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయని సీఎం వెల్లడించారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని, తాను ముందు చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరు అన్నారన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారని తెలిపారు.

తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని సీఎం స్పష్టం చేశారు. "మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు%ౌ% కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. మనం ఈవీ అడాప్షన్ లో హైదరాబాద్ ను నంబర్ వన్ గా చేశాక%ౌ% రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ కు హబ్ గా మారుస్తున్నాం.. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్ ను కొద్దిరోజుల క్రితం ప్రారంభించుకున్నాం. మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం.. ఇవాళ హెచ్ సీ ఎల్ లో ఉన్నాం. గ్లోబల్ కంపెనీగా హెచ్ సీ ఎల్ టెక్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 60 దేశాలలో ఆపరేట్ చేస్తోంది మరియు 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి అంచెలంచెలుగా హెసిఎల్ పెద్ద స్థాయికి ఎదిగింది. ఇవాళ 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదాపు 5 వేల మందితో కేఆర్ సీలో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్ సీఎల్ టెక్ హైదరాబాద్ లో గొప్ప పనులు చేస్తుంది." అని సీఎం వ్యాఖ్యానించారు.

## సీఎం రేవంత్‌తో ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు భేటీ..

సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ఛీఫ్ సెక్రెటరీ సారథ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసిందని వివరించారు. మరోవైపు, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత సొలిసిటర్ జనరల్ కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు.

న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ..
ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన తాజా చర్చల సందర్భంగా ఈ వివరాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీషీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

లీగల్ ఏజెన్సీ ఏర్పాటుకు సీఎం ఆమోదం
న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి అమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ ఆ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలీ రషీద్ అలబ్బర్ నేతృత్వంలో భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం

రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి. జూపల్లి మాట్లాడుతూ మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారని అన్నారు.వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగ%శీ% పనులు 2006లో ప్రారంభించడం జరిగిందని,దాదాపు 44కి. మీ సొరంగం పనులకు గాను..25కి.మీ పనులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తి కావడం జరిగిందన్నారు. 10ఏండ్ల కేసీఆర్ పాలనలో 11కి. మీ మాత్రమే సొరంగం పనులు పూర్తి చేశారని..రూ. 8లక్షల కోట్లు అప్పులు చేసి కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల్లో సొరంగం పనులు పూర్తి చేసిన కేసీఆర్.. ఈ పనులు ఎందుకు చేయలేదని జూపల్లి ప్రశ్నించారు.

ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 3లక్షలకు ఎకరాలకు సాగునీరు అందుతుందని, కాంగ్రెస్ కు పేరు వస్తుందనే ఈ పనులు కేసీఆర్ చేపట్టలేదని విమర్శించారు.తక్కువ ఖర్చుతో ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా సాగునీరు అందించే అవకాశం ఉంటుందని, సమస్యను పరిష్కరించే దిశగా సీఎం. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మాజి మంత్రి. హరీష్ రావు శ్రీశైలం సొరంగం సందర్శించి ,ప్రమాదంలో చనిపోయిన సీఎం. రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని అనడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వ హయంలో కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి, శ్రీశైలం పవర్ హౌస్ లో చనిపోతే కేసీఆర్ ఏనాడైన సందర్శించారా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు గురించి ప్రశ్నించే అర్హత కేసీఆర్, హరీష్ రావు , ఇతర బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు.ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు.

టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజూ సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు.గత పదేళ్ల కాలంలో కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్ కు పూల మాల వేశాడా అని ప్రశ్నించారు.వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య, క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారని, సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నారన్నారు. మొదటి సారి శాసనసభ్యులు అయినప్పటికీ నిత్యం ప్రజలతో ఉంటూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారని మంత్రి. జూపల్లి కొనియాడారు.

వెయ్యి మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశాలు :ఎంపీ. మల్లు రవి

ప్రభుత్వం అమలు చేసిన 6గ్యారంటీలో 5గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని.. వనపర్తిలో జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలతో సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నామని ఎంపీ మల్లు రవి అన్నారు.సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడి ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదువుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారని మల్లు రవి అన్నారు.

తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్న సీఎం. రేవంత్ రెడ్డి :ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు.14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు.మార్చి 2 తేదీన రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలుచేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి,రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్,జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి రాజేంద్రప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ విషయంలో కేంద్రం బాధ్యత వహించాలి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారని చెప్పారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న తమ నాయకుడిని బీఆర్ఎస్ పార్టీ సంప్రదించలేదని రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదని.. ప్రధాని వస్తే కేసీఆర్ కలవడంలేదని ఏదేదో చెప్పి కాలం గడిపారని చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని చాలా సార్లు కలిసి అడిగామని గుర్తుచేశారు. ఫెడరల్ సిస్టంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృష్ట్యా రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటి వరకు మెట్రో మలిదశ , మూసీ, ఓఆర్ఓఆర్, ట్రిపుల్ ఆర్ , హైదరాబాద్ తాగునీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించామని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చల్సి ఉందని అన్నారు. కిషన్ రెడ్డి రాష్ట్రానికి నిధులు తేకపోతే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ వేరు కాదని గమనించాల్సి వస్తోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తి అని ముందు నుంచి చెబుతున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా తీసుకున్న కుల సర్వేపై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
తప్పుడు ప్రచారాలు చేయొద్దు..
కేంద్రం ఎప్పుడైతే ఈబీసీకి సంబంధించి షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చాల్సిందేనని.. రాజకీయ కారణం చూపిస్తే సరిపోదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గుజరాత్‌లో ప్రధాని మోదీ స్టేట్మెంట్ ఉంది దాని మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని అన్నారు. కొంతమంది నేతలు తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ - ఇండియా అంటూ నేతలు రెచ్చగొడుతున్నాని ధ్వజమెత్తారు. తమకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. తమిళనాడులోఎన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరూ ఒక్క మాట మీదనే ఉంటారని చెప్పారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలని కోరారు. అది కేంద్ర ప్రభుత్వం బాధ్యతని.. లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మాజీ మంత్రి కేటీఆర్ మాటలు వింటే నవ్వువస్తోందని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం తాగు, సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## గాంధీభవన్‌లో ఇకపై కనిపించని ఫ్లెక్సీలు, బ్యానర్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన బాధ్యురాలుగా మీనాక్షి నటరాజ్‌ను ఆ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించింది. ఆమె శుక్రవారం అంటే ఫిబ్రవరి 28వ తేదీన హైదరాబాద్ రానున్నారు. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఇకపై బ్యానర్లు, కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని ఆ పార్టీ నేతలతోపాటు కేడర్‌ను ఆదేశించింది.అయితే గాంధీ భవన్ ఆవరణలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీతోపాటు రాహుల్ గాంధఈ ఫొటోలు మాత్రమే ఉండాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గాంధీ భవన్ ఆవరణలో ఉన్న ఇతర నేతల ఫొటోలు, కటౌట్లను సిబ్బంది తొలగించారు. ఇక మీనాక్షి నటరాజన్ రాకతో గాంధీ భవన్ రూపు రేఖలు మారనున్నాయనే ఓ చర్చ సైతం ప్రారంభమైంది.మరోవైపు ఫిబ్రవరి 28వ తేదీన.. అంటే రేపు.. గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్ హాజరుకానున్నారు. అలాగే పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు సీనియర్లు సైతం హాజరు కానున్నారు.
తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల వరకు దీపా దాస్ మున్షి వ్యవహరించారు. అయితే దేశంలోని వివిధ రాష్ట్రాలకు కొత్త వ్యవహారాల బాధ్యులను నియమించారు. ఆ క్రమంలో తెలంగాణకు మీనాక్షి నటరాజన్‌ను నియమించారు. ఆమె నియామకం ఖరారు అయిన తర్వాత... తొలిసారిగా శుక్రవారం హైదరాబాద్ వస్తున్నారు.
దీంతో ఆమెకు స్వాగతం పలికేందుకు పార్టీలోని నేతలంతా సమాయత్తమవుతోన్నారు. మీనాక్షి నటరాజన్.. హైదరాబాద్ వస్తున్న సందర్భంగా భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని.. అలాగే శాలువాలు, బొకేలు తీసుకు రావద్దంటూ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు.

## సింగరేణి బొగ్గు ధర తగ్గించండి

ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్ఛార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు.దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ%ౌ% సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా , విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలను కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## జగన్‌తో కుమ్మక్కై..తెలంగాణకు అన్యాయం చేశారు..

చూడటానికి అనుమతిస్తున్నామని... ఎవరినీ తమ ప్రభుత్వం అడ్డుకోవడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రెండు, మూడు నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పున ప్రారంభిస్తామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.కసీఆర్ హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. వాళ్ల హయాంలో నీటిపారుదల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని విమర్శించారు. తాము ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. కేసీఆర్ హయాంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నించారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. వాళ్ల ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు. హరీష్‌రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడారా అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ అడిగే నాథుడే లేరన్నారు. ఇప్పుడు హరీష్‌రావు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్దకు వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జగన్‌తో కుమ్మక్కై ప్రగతిభవన్‌లో విందులు, వినోదాలు చేసుకుంటుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కోసం రూ. 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నీరందించలేదని ధ్వజమెత్తారు. ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కట్ చేస్తే డీ ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయని చెప్పారు. అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నారు ఏమి చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. హెలికాప్టర్‌లో తిరగాలని తనకు ఏ మాత్రం లేదని.. తాను గతంలో పైలట్‌ను అని గుర్తుచేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల కోసం అత్యంత నిపుణులు కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు అబద్ధాలు అని.. ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

## నీటి కేటాయింపులపై కేఆర్ఎంబీ కీలక సూచనలు

నీటి అవసరం ఉంటుందో ప్రతి 15 రోజులకు ఒకసారి భేటీ కావాలని బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం సాగర్ నుంచి ఏపీ 7వేల క్యూసెక్కులు, తెలంగాణ 9వేల క్యూసెక్కుల వాటర్ డ్రా చేసుకుంటున్నట్లు పేర్కొంది. శ్రీశైలం నుంచి 2, 200 క్యూసెక్కుల నీటిని ఏపీ తీసుకుంటుంది. శ్రీశైలం నుంచి తెలంగాణ కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 2,400 క్యూసెక్కులు డ్రా చేసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. రెండు ప్రాజెక్టులలో ఉన్న 70 టీఎంసీలను సమ్మర్ వరకు పొదుపుగా వాడుకోవాలని కృష్ణానది యాజమాన్య బోర్డు సూచనలు చేసింది.

## పీసీ ఘోష్ కమిషన్ విచారణలో ఆసక్తికర సంఘటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**
కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ జరుపుతోన్న విచారణ గురువారం కాస్తా వాడి వేడిగా సాగింది. ఈ కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎన్‌సీలు నల్ల వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు, హరి రామ్, సీడీఓ మాజీ సీఈ నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. తొలుత నల్ల వెంకటేశ్వర్లను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్.. క్రాస్ ఎగ్జామిన్ చేశారు. ఆ క్రమంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ ఎందుకు మార్చారంటూ ఆయన్ని పీసీ ఘోష్ ప్రశ్నించారు. దీంతో నల్లా వెంకటేశ్వర్లు సమాధానమిస్తూ.. గ్రావిటీ కెనాల్ పొడవు తగ్గించడం, కెపాసిటీ పెంచడం, అటవీ భూముల సేకరణ తగ్గించడం, ఎత్తిపోతలు, విద్యుత్ భారం తగ్గించడానికి బ్యారేజిల నిర్మాణ స్థలాలను మార్చినట్లు కమిషన్‌కు ఆయన సోదాహరణగా వివరించారు.అలాగే ఎవరి సూచనల మేరకు లొకేషన్ మార్చారంటూ మరో ప్రశ్నను ఆయనకు కమిషన్ సంధించింది. సీఈ నుంచి వచ్చిన సూచనల మేరకే బ్యారేజ్ నిర్మాణ స్థలాలు మార్చినట్లు తెలిపారు. ఇక ఎవరి ఆదేశాల మేరకు బ్యారేజీలో నీరు స్టోర్ చేశారంటూ కమిషన్ ప్రశ్నించగా.. నాటి సీఎం కేసీఆర్ సూచనల మేరకే నీటిని స్టోర్ చేశామని పేర్కొన్నారు.అదే విధంగా పనుల ఆలస్యంగా చేసినందుకు ఏజెన్సీలకు ఎప్పుడైనా పెనాల్టీలు వేశారా? అని కమిషన్ ప్రశ్నించగా.. అలాంటి పని తాము ఎప్పుడు చేయలని కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు సమాధానమిచ్చారు. బ్యారేజ్‌ల నిర్మాణ సమయంలో సరిగ్గా మానిటర్ చేయలేదని ఒప్పుకుంటారా ? అన్న కమిషన్ ప్రశ్నకు .. బ్యారేజ్ నిర్మాణ సమయంలో తాను తరచూ వెళ్లేవాడినని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రతి ప్రశ్నకు రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావు తెలియదు.. గుర్తు లేదంటూ సమాధానమిచ్చారు. దీంతో జస్టిస్ పీసీ ఘోష్ కొంత అసహనం వ్యక్తం చేస్తూ.. మీరు ఎప్పుడు విధుల నుంచి రిటైర్ అయ్యారంటూ మురళీధర్ రావును సూటిగా ప్రశ్నించారు.తాను 2024, ఫిబ్రవరిలో రిటైర్డ్ అయ్యానంటూ మురళీధర్ రావు సమాధానమిచ్చారు. దీంతో మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. తాను ఇచ్చిన తీర్పులు ఇప్పటికీ తనకు గుర్తు ఉన్నాయన్నారు. మీరు అప్పుడే మరిచిపోయారా? అంటూ జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాను మెమొరీ లాస్ అయినట్లు మురళీధర్ రావు సమాధాన మిచ్చారు. దీంతో పుస్తకాలు చదవితే జ్ఞాపకశక్తి పెరుగుతుందంటూ రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావుకు కమిషన్ సూచించింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. లక్షల కోట్ల వ్యయంతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు సదరు ప్రాజెక్ట్‌లోని పిల్లర్లు కృంగాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో భారీగా అవినీతి చోటు చేసుకుందని.. అందుకే ఈ విధంగా కృంగిందంటూ ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పించాయి. అయితే తాము అధికారంలోకి వస్తే.. ఈ వ్యవహారంపై విచారణ చేపడతామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చింది.

ఇంతలో ఎన్నికలు వచ్చాయి. తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం.. అ నాటి సంఘటనలపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ క్రమంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట.. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో పాలు పంచుకొన్న ఉన్నతాధికారులను విచారిస్తోంది.

# ఆకట్టుకున్న కాంగ్రెస్ నేత వడ్డే రామారావు మనవరాలు నృత్య కళా ప్రదర్శన..

వరంగల్ వేయి స్తంభాల గుడిలో భరతనాట్యం చేసిన చిన్నారి లిఖితసాయిశ్రీ..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత వడ్డే రామారావు మనవరాలు భరతనాట్యంలో అదరగొట్టింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్ లోని వేయి స్తంభాల గుడి వద్ద భరతనాట్యం ప్రదర్శించడంతో ఎంతో ఆకట్టుకొని బహుమతి సాధించింది. రామారావు కూతురు నిహారిక, కృష్ణారావు దంపతుల కుమార్తె లిఖిత సాయి శ్రీ ఖమ్మంలోని ప్రైవేట్ స్కూల్లో చదువుతోంది. చిన్ననాటి నుండి భరతనాట్యంలో తనదైన శైలిలో ఎంతగానో రాణిస్తుంది. పండగ సందర్భంగా వరంగల్ లో ప్రదర్శనకు ఎంపిక కావడంతో ఆ చిన్నారి



అక్కడ ప్రదర్శించిన భరతనాట్యం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారిని ప్రముఖులు అభినందించి బహుమతులను పంపిణీ చేశారు. చిన్నారి నృత్యాన్ని తాత, అమ్మమ్మతో పాటు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులందరూ ప్రదర్శనను తిలకించారు. చిన్నతనంలోనే మంచి కళాభినయంతో ప్రదర్శించడం పట్ల ప్రముఖులతోపాటు పలువురు అభినందనలు చిన్నారిని అభినందించారు. జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు కూడా చిన్నారిని అభినందనలు తెలిపారు.

# అక్రమ రవాణా చేస్తున్న ఇసుకను పట్టుకున్న పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్

**ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్)**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదుగురుపై కేసు నమోదు స్థానిక వివరాల్లోకి వెళ్తే పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంపుల గ్రామంలో భారత్ పెట్రోలియం బంక్ పక్కనగల రైస్ మిల్లు స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను నిల్వ చేసి హైదరాబాద్ కు తరలించడానికి లోడ్ చేస్తుండగా ఒక కంటైనర్ లారీని మరియు లోడర్ని సీజ్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు నిల్వ చేసిన దాదాపు 20 ట్రాక్టర్ల ఇసుక గూర్చి తాసిల్దార్, ఓదెల తాసిల్దార్ కు సమాచారం ఇవ్వడం జరిగింది. నేరస్తులైన పెద్దిరెడ్డి జనార్దన్ రెడ్డి మణిదీప్ పొన్నగంటి సురేష్ కోరి భాస్కర్, రాజన్ కుమార్ లు. రైస్ మిల్లుకు సంబంధించిన ఉనుక.ను మరియు ఇసుక ను కలిపి కంటైనర్ లో తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది ఇసుకను అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిలువచేసి హైదరాబాదుకు తరలించడానికి సిద్ధం చేస్తున్న నేరస్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ గారు తెలిపినారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను నిలువ చేసిన, తరలించిన చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు



# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం పోలింగ్..**
**మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం..**
**మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం..**
**సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం..**
**రిక్కాబజార్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్..**











ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)

జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు, సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్ లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.
ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్ ట్లు తెలిపారు.
జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం, మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం, మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం, సాయంత్రం 4.00 గంటలకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు.

సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎన్నికలలో 3805 మంది ఓటు వేయగా, అందులో 2218 మంది పురుష ఓటర్లు, 1587మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

పోలింగ్ ముగిసిన తర్వాత నల్గొండలో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు పోలీసులు కట్టుదిట్టంగా చేశారని, పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ అన్నారు.



# ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే : జాజాల



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 27/అ క్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తన ఓటు హ క్కును వినియోగించుకున్నారు మెదక్-ని జామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభ ద్రులఎన్నికలపోలింగ్ సందర్భంగా గురువా రం ఆయన లింగంపేట్ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పో లింగ్ కేంద్రంవద్దకు చేరుకొని తన ఓటు హ క్కును వినియోగించుకున్నారు

# రఘునాథపల్లిలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**98 శాతం పోలింగ్**




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 27: వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రఘు నాథపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గురువారం జరిగి98 శాతం ఓట్లు పోలయ్యాయి. మండలంలో 47 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 46 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వి నియోగించుకున్నారు. రఘునాథపల్లి పోలింగ్ కేంద్రంను జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరిగేటట్లు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు, కార్యక్రమంలో ఎస్సై నరేష్ తో పాటు సిబ్బంది ఉన్నారు

# స్నేహితుని కుటుంబానికి చేయూత



**జనగామ జిల్లా/: రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 27:**

మండలంలో ని పతేషాపురం గ్రామానికి చెందిన, గడ్డం మహేందర్ జనగామ ఆర్టీసీ హెయిర్ విత్ బస్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు, ఇటీవల రోడ్డు ప్రమాదంలోమృతిచెందగా విషయం తెలుసుకున్న, జనగామ డిపోకు చెందిన, హెయిర్ విత్ అసోసియేషన్ బస్సు డ్రైవర్లు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు, 55 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆకుటుంబానికి చేయూతన అందించారు కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బోనగిరి బిక్షపతి, ఉపాధ్యక్షులు చేవెళ్లి కొమురయ్య, బాల్నే రమేష్, కోశాధికారి దామెర వెంకటేశ్వర్లు, డ్రైవర్స్ కమలాకర్ రెడ్డి, చెవుల రాజు, సిహెచ్ నాగరాజు, బోడ రాజు, టి నర్సింహా, ఎన్ వెంకటేష్, యం నాగరాజు, జి లింగం, ప్రసాద్, రఫిక్, నరేష్, యూనియన్ డిపార్ట్మెంట్ కండక్టర్లు, తదితరులులున్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 27 / అక్షరం న్యూస్**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను చేయడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. గురువారం కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గంధం గూడా విజ్ఞాన్ కాలేజ్, బైరాగిగూడా మైనారిటీ రెసిడెన్షియల్, బండ్లగూడ ఆర్డెంట్ కాలేజ్ ల వద్ద పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో కమిషనర్ చంద్ర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పరీక్ష రాసేవారు తమ దృష్టికి తేవాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# ఎమ్మెల్సీ పోలింగ్‌లో తీవ్ర ఉద్రిక్తత.. రాళ్లు రువ్వుకున్న బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు..

%మంచిర్యాల: తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. కొన్ని చోట్ల ప్రశాంతంగా, మరి కొన్ని చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా, నస్పూర్ మున్సిపాలిటీలోని తీగల్ పహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ కాంగ్రెస్ వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతపై స్థానిక ఎస్ఐ చేయి చేసుకున్నారని పేర్కొంటూ కార్యకర్తల ఆందోళనకు దిగారు. దీంతో బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దూసు కెళ్ళాయి. పరస్పరం రాళు రువ్వుకున్నారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టి.. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కాగా పోలీసు కమిషనర్ శ్రీనివాస్ అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్ఐ కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని స్థానిక బీజేపీ నేత కమలాకరరావు ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎస్ఐ బీజేపీ నేతపై దాడి చేశారంటూ బీజేపీ కార్మకర్తలు ఆందోళనకు దిగారు. మరోవైపు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బీజేపీ శ్రేణులపై దూసుకు వచ్చారు. దీంతో ఇరు వర్గాల మధ్య పరస్పరం వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఒక నొక దశలో పరిస్థితి చేజారి ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు పరస్పరం రాళు రువ్వుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ సంఘటన ప్రదేశానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఎన్నికలను రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.



ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం ప్రారంభమైంది. ఓటు హక్కును 69,134 మంది పట్ట భద్రులు, 5,693 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. అధికారులు150 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్దతిలో ఓటింగ్ జరుగుతోంది. ఎన్నికల విధుల్లో 1500 మంది సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో బందోబస్త్ ఏర్పాటు చేశారు. మంచిర్యాల జిల్లాలో అత్యధిక ఓటర్లు ఉన్నారు. ఇక్కడ పురుష ఓటర్లు కీలకంగా ఉన్నాయి. అలాగే నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఓటును వేసేందుకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తరలివస్తున్నారు. ఈ క్రమంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

# యాడిట్ పెట్టండి.. ఎంత ఖర్చయినా భరిస్తాం!

### సొరంగం నుంచి బయటికెళ్లే ద్వారం ఏర్పాటు చేయండి

### అధికారులకు ఉత్తమ్ సూచన

### 14 కి.మీ. వద్ద ఏర్పాటు..

### అర్విందకుమార్ ప్రతిపాదన



శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం ఇన్‌లెట్ (దోమలపెంట నుంచి) 14 కిలోమీటర్ల వద్ద యాడిట్ (సొరంగం నుంచి బయటికి వెళ్లే ద్వారం) పెట్టడానికి చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు చెప్పారు. అందుకు ఎంత ఖర్చయినా భరించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గురువారం సహాయక చర్యలు పరిశీలించడానికి వెళ్లిన ఆయన దోమలపెంటలో అధికారులతో సమీక్ష చేశారు. నేషనల్ జియో ఫిజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌తో పాటు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎసీ)కి చెందిన నిపుణులు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని గుర్తించడానికి వీలుగా చర్యలు తీసుకుంటున్నారని రెవెన్యూ(విపత్తులు) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందకుమార్ మంత్రికి నివేదించారు. ప్రతి షిఫ్టులో 20 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఇన్‌లెట్ నుంచి 14 కిలోమీటర్ల వద్ద ఒక యాడిట్ పెడితే.. మున్ముందు సహాయక చర్యలు, టన్నెలింగ్ పనులు, నిర్వహణకు ఉపయుక్తంగా ఉంటుందని అర్విందకుమార్ గుర్తు చేయగా.. తగిన అనుమతి తీసుకొని పనులు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు.

యాడిట్ నిర్మాణానికి ఎంత ఖర్చయినా నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిర్మాణ సంస్థ (జేపీ అసోసియేట్) ప్రతినిధులకు తెలిపారు. సహాయక పనులు నిరంతరం కొనసాగించాలన్నారు. సహాయక చర్యలకు అడ్డంగా ఉన్న వస్తువులను తొలగించడానికి రైల్వే నుంచి ప్లాస్మా కటింగ్ మిషన్, బ్రోకో కటింగ్ మిషన్, అల్ట్రా థర్మిక్ కటింగ్ మిషన్‌లు వినియోగిస్తున్నామని మంత్రికి అధికారులు నివేదించారు. గురువారం ఉదయం వెళ్లగానే అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి.. మళ్లీ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వచ్చే క్రమంలో సహాయక చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విపత్తు దళానికి చెందిన నిపుణులు దెబ్బతిన్న కన్వేయర్‌ను తొలగిస్తే సహాయక చర్యలు ముమ్మరం చేస్తామని నివేదించగా.. కన్వేయర్ తొలగిస్తే మళ్లీ మరమ్మతులు చేయడం కష్టమని, సహాయక చర్యల కోసం లోకో ట్రైన్‌ను వినియోగించుకోవాలని, పరికరాలన్నీ సొరంగంలోకి లోకో ట్రైన్ తీసుకెళుతుందని నిర్మాణ సంస్థ ప్రతినిధులు గుర్తు చేశారు. సొరంగంలో ప్రమాదం జరిగిన ప్రదేశం కచ్చితంగా ఎక్కడ ఉంది? చిక్కుకున్నవారు ఎక్కడున్నారనే వివరాలు కనుక్కోవడానికి వీలుగా గ్రౌండ్ పినట్రేటింగ్ రాడార్ (జీపీఆర్) యంత్రాన్ని పంపించారు. ఈ యంత్రం గురువారం రాత్రికల్లా వివరాలతో బయటికి రానుందని అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణ పరుగు ఆగదు!

### రాష్ట్రం క్రేజ్ పెట్టుబడులతో తెలిసొచ్చింది

### అనుమానించిన వాళ్లే అభినందిస్తున్నారు

### రాష్ట్రాభివృద్ధిని ప్రపంచమే ఒప్పుకుంది

### హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ప్రారంభంలో సీఎం

### గోల్ఫ్ కోర్స్-విల్లా భూముల వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకుందాం

### సీఎంను కలిసిన 'ఎమ్మార్' వ్యవస్థాపకుడు

### గత అధికారుల కమిటీకి అదనంగా న్యాయ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్న సీఎం

### వైఎస్ హయాంలో ఎమ్మార్ భూకేటాయింపులు

### ప్రస్తుత విలువ రూ.40 వేల కోట్ల పైనే

హైదరాబాద్, ఫిబ్రవరి 2: తెలంగాణ సత్తా ఏంటో, దానికున్న క్రేజ్ ఏంటో గత రెండు దఫాల దావోస్ సమావేశాల్లో కుదిరిన ఒప్పందాలతో, తాజాగా ముగిసిన బయోఏషియా సదస్సుతో ప్రపంచానికంతటికీ తెలిసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్ అని తాను అన్నప్పుడు మొదట్లో సాధ్యమేనా? అని కొందరు సందేహాలు వ్యక్తం చేశారని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడులు, ఏర్పాటవుతున్న భారీ పరిశ్రమలు, జరుగుతున్న పరిణామాలతో అందరూ తమ సత్తాను అంగీకరిస్తున్నారని తెలిపారు. తమ ప్రభుత్వాన్ని అనుమానించినవాళ్లే నేడు అభినందిస్తున్నారని చెప్పారు. దావోస్ సమావేశాల్లో మొదటి దఫా రూ.41 వేల కోట్లు, రెండోసారి రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలను సాధించామని ప్రస్తావించారు. నిన్ననే ముగిసిన బయోఏషియా అంతర్జాతీయ సదస్సులో దిగ్గజ ఫార్మా కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాలు సానుకూల వాతావరణానికి అద్దం పట్టాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచమంతా ఒప్పుకుంటోందని, ఇక తెలంగాణ పరుగు ఆగదని వ్యాఖ్యానించారు. మాదాపూర్‌లో 3.2 లక్షల చదరపు అడుగుల్లో, 5 వేల ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన హెచ్‌సీఎల్ కొత్త క్యాంప్‌సను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కలిసి గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం హైదరాబాద్, తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా, రాష్ట్రంగా నిలిచాయని చెప్పారు. ఇప్పుడు మన పోటీ ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు నగరాలతో కాదని, ప్రపంచ స్థాయి నగరాలతోనని స్పష్టం చేశారు. రాష్ట్రం అనేక రంగాల్లో సాధించిన పెట్టుబడులే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రోత్సహించడంలో, పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నంబర్ 1గా ఉందని చెప్పారు. రాష్ట్రం డేటా సెంటర్ల హబ్‌గా, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్, స్కిల్ డెవలప్‌మెంట్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ రంగాల్లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ అత్యధిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. కృత్రిమ మేధ (ఏఐ)ను ముందుగా అందిపుచ్చుకున్నామని ప్రస్తావించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన రాష్ట్రంగా మార్చుతామని చెప్పినప్పుడు కొందరు సాధ్యం కాదన్నారని, తాము సాధించిన పెట్టుబడులు అది సాధ్యమేనని నిరూపిస్తున్నాయని చెప్పారు. 60 దేశాల్లో డిజిటల్, ఇంజనీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో 2.2 లక్షల మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ దేశ గౌరవాన్ని పెంచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2007లో హైదరాబాద్‌లో ప్రారంభమైన హెచ్‌సీఎల్.. ఇప్పుడు కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరో ఐదువేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు.

సిటీ కంపెనీలకు 15 పేటెంట్లు

నైపుణ్యాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యునివర్సిటీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కూడా భాగస్వామి కావాలని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. ఆనంద్ మహీంద్రా లాంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలను యునివర్సిటీలో భాగస్వామ్యం చేశామని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఏర్పాటులో ఐటీరంగం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నూతన ఆవిష్కరణలకు హైదరాబాద్ హబ్‌గా మారిందని, ఇటీవలే నగరానికి చెందిన టెక్ కంపెనీలు 15 పేటెంట్లు పొందాయని ప్రస్తావించారు. త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి స్విట్జర్లాండ్ దిగ్గజ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో సి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.




## వ్యవసాయ వర్సిటీలో వీసీల సన్మానంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 27 / అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో వ్యవసాయ సంబంధిత విశ్వవిద్యాలయాలు ఉండడం సంతోషంగా ఉందని, ఈ మేరకు సమర్థులైన వైస్ ఛాన్సర్లను కలిగి ఉండడం గొప్ప విషయం అని శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో వైస్ ఛాన్సర్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ వర్సిటీ విసి ఆల్దాస్ జానీ ఆధ్వర్యంలో వెటర్నరీ యూనివర్సిటీ నూతన విసిగా నియమితులైన జ్ఞాన ప్రకాష్ ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యూనివర్సిటీలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. 10 సంవత్సరాల తర్వాత ఇలాంటి కార్యక్రమాన్ని చూస్తున్నానని వ్యాఖ్యానించారు. మూడు యూనివర్సిటీల ఉపకులపతులు ఒకే వేరీ పైకి వచ్చి యూనివర్సిటీల సమస్యలపై పురోగతి సాధించడం గొప్ప విషయం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరిగి యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ విసి డాక్టర్ రాజిరెడ్డి, రిజిస్టార్ విద్యాసాగర్, డిన్ నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహాదేవ స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 27:**
మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తు లకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని రఘునాథపల్లిసిఐ ఎడవెల్లి శ్రీ నివాస రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సిఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డితో పాటు తహసీల్దార్ మోహిస్సిన్ ముఖ్తబ హాజరై మాట్లాడారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కూరెల్లి పెద్ద ఉపేందర్ సిఐ శ్రీనివాస రెడ్డి, ఎస్ఐ నరేష్, తహసీల్దార్ మోహిస్సిన్ ముఖ్తబను సన్మానించారు. కర్యక్రమంలో ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ. బచ్చు చిరంజీవులు, వేదకుమార్, వినయ్ కుమార్, పోకలపోషనాథం, బాలరాజు, లగిశెట్టి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యం కలిగితే క్షమించండి

### ఐక్యతా మహాయజ్ఞం.. మహా కుంభమేళా

### మేనేజ్‌మెంట్, ప్లానింగ్ నిపుణులకు ఇదో అధ్యయనాంశం

### ప్రపంచంలో దీనికి సమానమైన ఉదాహరణ మరోటి లేదు: మోదీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45రోజుల పాటు సాగిన మహా కుంభమేళా ఘనంగా ముగిసింది. ఈ నేపథ్యంలో కుంభమేళాను 'ఐక్యతా మహాయజ్ఞం'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. శతాబ్దాల అణచివేతకు ముగింపు, కొత్త శకం ఆవిర్భావానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులు అసౌకర్యానికి గురైతే క్షమించాలని కోరారు. కుంభమేళా గురించి ప్రధాని గురువారం తన బ్లాగులో రాశారు. 'మహా కుంభమేళా ముగిసింది. ఐక్యత మహా యజ్ఞం పూర్తయింది. ఒక జాతి మేల్కొన్నప్పుడు, వందల సంవత్సరాల నాటి బానిస మనస్తత్వ సంకెళ్లను విచ్ఛిన్నం చేసి, కొత్త చైతన్యంతో శ్వాస తీసుకోవడం ప్రారంభించినప్పుడు.. జనవరి 13నుంచి ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఐక్యత మహాకుంభ్‌లో మనం చూసిన దృశ్యమే కనిపిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. 'ఈ కుంభమేళా ఐక్యతకు ప్రతీక. గత 45 రోజులుగా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రతిరోజూ సంగమ తీరానికి తరలి వచ్చారు. పవిత్ర త్రివేణీ సంగమంలో స్నానం చేయాలన్న భావోద్వేగాల ప్రభంజనం భక్తుల్లో పెరుగుతూనే ఉంది.

గంగా, యమున, సరస్వతి నదుల సంగమం ప్రతి భక్తుడిలోనూ ఉత్సాహాన్ని, శక్తిని నింపుతోంది. కుంభమేళా నేటి ఆధునిక యుగంలో ప్రణాళికలు, విధానాల రూపకల్పన నిపుణులతో పాటు మేనేజ్‌మెంట్ నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. ఇంత గొప్ప కార్యక్రమాన్ని మొత్తం ప్రపంచంలో దేనితోనూ పోల్చలేం. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు' అని మోదీ రాసుకొచ్చారు. 'సంగమ తీరానికి ఇన్ని కోట్లమంది ప్రజలు ఎలా వచ్చారా అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ కోట్లాది మందికి ఎవరూ అధికారికంగా ఆహ్వానాలు పంపలేదు. అయినా కుంభమేళాకు వచ్చిన ప్రజలు పవిత్ర సంగమంలో పుణ్య స్నానాలు చేశారు, అమెరికా జనాభా కంటే దాదాపు రెట్టింపు మంది పుణ్య స్నానాలు ఆచరించారు. భవిష్యత్తులో దీనినుంచి ప్రేరణ పొంది ఇదే విశ్వాసం, ఐక్యతతో ముందుకు సాగాలి' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహా కుంభమేళాను విజయవంతం చేసినందుకు యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని, ప్రయాగ్‌రాజ్ ప్రజలను ప్రధాని ప్రశంసించారు.

ప్రపంచ స్థాయి కార్యక్రమం: సీఎం యోగి

మహా కుంభమేళాను విజయవంతంగా నిర్వహించిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కొనియాడారు. ఇదో ప్రపంచ స్థాయి కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ప్రధాని దార్శనికత, దూరదృష్టి తమకు సహాయపడ్డాయని తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

.. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కాలిలిపట్టభద్రుల స్థానానికి 68.50%, ఉపాధ్యాయుల స్థానానికి 94.42% పోలింగ్ నమోదు

లిలిరామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు




**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో పట్ట భద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా అన్నారు. గురువారం లిఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తోలి కలిసి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా లిఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా మాట్లాడుతూ,లి జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగిందని, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 13098 మంది, మహిళలు 8160 మొత్తం 21259 మంది ఓటర్లు అనగా 68.50% శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 611 మంది, మహిళలు 438 మొత్తం 1049 మంది ఓటర్లు అనగా 94.42 శాతం పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించామని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రామగుండం లోని సేక్రేడ్ హర్ట్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో రామగుండం తాహసిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్ ..




**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్ )**

కరీంనగర్ -నిజామాబాద్ -అదిలాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ (బాలుర )నందు ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు సాగింది. ఉదయం పూట నెమ్మదిగా సాగిన పోలింగ్, మధ్యాహ్నం సరికి జోరు అందుకుంది.4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అనుమతి ఇస్తున్నారు. హుస్నాబాద్, అక్కనపేట్,కోహెడ, బెజ్జంకి, మండలాలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 74.36 శాతం. అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 94.13 శాతంగా పోలింగ్ నమోదయింది.

-ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి పొన్నం. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ (బాలుర )నందు ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టభద్రులు అందరి విధిగా ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ ఆధారంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యమనీకి ఊపిరి పోసిన బియ్యాల జనార్ధన్ సార్‌కు ఘన నివాళి

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఆదివాసీల ఆత్మ బంధువు బియ్యాల జనార్ధన్ రావు సార్ గారి వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్కగారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వద్ద సారయ్య గారి ఆధ్వర్యంలో బియ్యాల జనార్ధన్ రావు సార్ గారి వర్ధంతి సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య గారు మాట్లాడుతూఏజెన్సీ ప్రాంతం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దళిత పీడిత బహుజన వర్గాలకు వెన్నుదన్నుగా నిలబడి ఆదివాసీల ఆత్మబంధువై పేరు లిఖించుకున్న ఉద్యమకారుడు బియ్యాల జనార్ధన్ రావు సార్ గారు మన మధ్య లేకపోవడం ఈ ప్రాంతానికి తీరని లోటు తెలంగాణ ఉద్యమంలో తన వాక్కు చతుర్యంతో ప్రతి పల్లెలో ఉద్యమ స్ఫూర్తిని నింపి తెలంగాణ పోరాటంలో మన కొత్తగూడ మండలానికి ఒక గుర్తింపు తీసుకొచ్చారని జోహార్



జనార్దన్ సార్ జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు వీరనేని వెంకటేశ్వర్రావు, డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూపుసింగ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ సుంకరబోయిన మొగిలి కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు భోజనానికి ప్రశాంత్ రెడ్డి, ఓబీసీ జనరల్ సెక్రటరీ వల్లెపు రంజిత్ యూత్ ఉపాధ్యక్షులు చొప్పారి కుమార్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోలం వెంకన్న, బానోత్ దేవేందర్ యాదగిరి కిరణ్ మెకానిక్ వెంకట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలను స్వయంగా ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గత పాలకుల అసమర్థ నిర్ణయాల వల్ల వేసవి కాలం రాకముందే రామగుండం నియోజకవర్గంలోని గోదావరి నదిలో నీరు లేక దాదాపుగా పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఏర్పడిన తరుణంలో గురువారం మధ్యాహ్నం రామగుండం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి సంస్థ సహకారంతో గోదావరి నదిలో ప్రోక్లైన్ ను స్వయంగా నడిపి ఇసుక మేటలు తోడి పనులను ప్రారంభించి సంబంధిత అధికారులకు అవసరమగు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే తో పాటు సింగరేణి సంస్థ ఆర్జి-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## కమనీయం :రమణీయం... వైభవంగా శివపార్వతుల కళ్యాణం..

ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకున్న లక్ష్మీపురం..

వేడుకలను తన్మయంతో తిలకించిన భక్తులు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 27 (అక్షరంన్యూస్)**

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో కళ్యాణం నిర్వహించారు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తుల ను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్ర ప్రకారం పూజ లు నిర్వహించారు. కళ్యోత్సవంలో స్వామి అమ్మవార్లకు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు శాసనసభ్యులు రాందాస్ నాయక్ లలిత దంపతులు ప్రత్యేకపట్టు వస్త్రాలు సమర్పించి పీటల మీద కూర్చుని శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు.లోక కళ్యాణం కాంక్షిస్తూ విశ్వశాంతి ప్రజా శ్రేయస్సుకు సంబంధించిన సకల శుభాలు కలగాలని అర్చక స్వాములు సంకల్ప పటం పఠించారు కళ్యాణ్ ఉత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా వైభవంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీ వాసవి నటరాజ మహిళ భజన బృందం నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ టి పి సి సి కార్యదర్శి నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు దొడ్డ పుల్లయ్య బాలాజీ నాయక్ నూతి వెంకటేశ్వరరావు పొట్లపల్లి నాగేశ్వరరావు మల్లు రామకృష్ణ అడుసుమల్లి గణేష్ పమ్మి అశోక్ ఎడ్లపల్లి వీరయ్య చౌదరి వనజ దంపతులు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలంలోని గుండం గ్రామంలో శివరాత్రి వేడుకల సందర్భంగా శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న చిన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి లోకి తీసుకువస్తాం అని భక్తులకు ఇబ్బందులూ లేకుండా చేస్తామని మంత్రి గారు అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# శివపార్వతుల కళ్యాణం కమనీయం.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం..

వందల సంవత్సరాల చరిత్ర ఉన్న శంభు లింగేశ్వర స్వామి కళ్యాణం జరిపించడం అదృష్టం..బీపీ నాయక్

చరిత్ర కలిగిన ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలి, ప్రతిష్టను మరింత పెంచాలి..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 27 (అక్షరంన్యూస్)**



బోనకల్: స్వగ్రామం బోనకల్ గ్రామంలో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయం నందు నిన్న రాత్రి జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి కల్యాణాన్ని జరిపించిన బీపీ నాయక్ దంపతులు.ముందుగా మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో బిపి నాయక్ స్వగృహం నుండి కళ్యాణ వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ, నియోజకవర్గ ప్రజలందరూ, రాష్ట్ర ప్రజలందరూ స్వయం సమృద్ధిగా, పాడిపంటలతో, సంపూర్ణ ఆరోగ్యంతో, అభివృద్ధితో ముందంజలో ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆ శివయ్య ఆశీస్సులు ఉండాలని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వారి దంపతుల పేరా అర్చన చేసి ఆ శివపార్వతుల ఆశీస్సులు ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాస్, మాజీ చైర్మన్ మరీదు తిరుపులు, గ్రామ పెద్దలు బానోత్ స్వామి, యార్లగడ్డ చిన్న నరసింహ, బండి వెంకటేశ్వర్లు, గంగుల పుల్లయ్య, గుగులోత్ శ్రీను,భూక్యా సైద, మోర్ల వంశీ, మరీదు శేషు,రాము, నంద నరసింహ, మరీదు నరసింహారావు, భూక్యా శ్రీను, బాలాజీ,మరీదు రామారావు, కోలా రాము, ఆత్మకూరి కృష్ణయ్య, వేమా లలిత బృందం, మహిళలు తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎడ్లబండ్ల పోటీలు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కొలువైన శ్రీ స్వయం భూ కట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.స్వామి వార్లను పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలునిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా దేవస్థాన ఆవరణలో ఎడ్లబండి పోటీలను నిర్వహించారు.ఈ ఎడ్ల బండి పోటీలలో 21 పోటీలో ఉండగా, పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి పావుతులం బంగారం,ద్వితీయ బహుమతి 10 తులాల వెండి,తృతీయ బహుమతి 8 తులాల వెండిని అందజేశారు.ఈ ఎడ్ల బండి పోటీలను చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు వచ్చి ఆసక్తిగాతిలకించారు.ఆనంతరంఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ,ఆలయ భక్త బృందం,నాయకులు,గ్రామ యువత, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి - గుగులోతు స్వరూప



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి నీ గెలిపించాలని పార్టీ రాష్ట్ర నాయకురాలు కొత్తగూడ మండల బిజెపి ఇన్చార్జి గుగులోత్ స్వరూప అన్నారుబిజెపి పార్టీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించలిని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

### సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం

### విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**





బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.

తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), శ్రీ ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్) శ్రీ డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) శ్రీ మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) శ్రీ ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు శ్రీ సురేందర్ రాజు, శ్రీ శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ శ్రీ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## రామగుండం లో పోలీస్ పాలన నడుస్తోంది

### రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం లో ప్రజాపాలన కాదు పోలీస్ పాలన సాగుతోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు నాంతాబాద్ కిరణ్ జీ పట్ల సీఐ దురుసుగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు న్యాయవాదులు విధులను బహిష్కరించాగా వారికి రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గం లో పోలీస్ రాజ్యం నడుస్తోందని ...అంతర్గాం %వా.×% బి.ఆర్.ఎస్ పార్టి నాయకులను పార్థి మారకపోతే కేసులు పెడుతూ బెదిరిస్తున్నడని, ఇక్కడ గోదావరిఖని వన్ టౌన్ %జ.×% కి దొంగలను పట్టుకోవడంలో శర్ధ లేదని గంజాయిని నియత్రించడం లేదని ఇక్కడ మర్డర్ల జరుగుతుంటే వాళ్లని పట్టుకోవడం చేతకావడం లేదని విమర్శించారు. ఒక కేసు విషయానికి పోలీస్ స్టేషన్కు వెళ్లిన న్యాయవాది కిరన్ జీ పట్ల సీఐ దురుసుగా ప్రవర్తిస్తూ కనీస గౌరవం లేకుండా దూషించడం సరైనది కాదన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు మురళిధర్ రాకం వేణు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కొరకు రామగుండం నియోజకవర్గం పోలింగ్ స్టేషన్లను సందర్శించిన బిజెపి నాయకులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా బిజెపి పార్టీ అభ్యర్థి కొరకు బిజెపి నాయకులుగోమాస శ్రీనివాస్ సోమవారపు లావణ్య కాజీపేట శివాజీ సోమవారపు అరుణ్ కుమార్ ఆంజనేయులు నాలుగు పోలింగ్ స్టేషన్స్ 11 బూతులలో రామగుండం అంతర్గా పాలకుర్తి గోదావరిఖనిలో పోలింగ్ బూత్ స్టేషన్ లకి విజిటింగ్ చేయడం జరిగింది ఇందులో భాగంగా పోలింగ్ స్టేషన్ లో సందర్శించి ఓట్లు వేసేటువంటి వారికి ఎలాంటి ఇబ్బందులు పడుతుంటే కార్యకర్తలు దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ఓటింగ్ శాతాన్ని బిజెపి పార్టీకి ఓటు వేయాలని ప్రతి ఒక్క ఓటరిని కోరడం జరిగింది అనంతరం ప్రతి ఓటర్లకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, కాజీపేట శివాజీ, సోమవరపు లావణ్య అరుణ్ కుమార్, సంజీవ్ రెడ్డి డీటీ అధ్యక్షుడు పెద్దపల్లి రవీందర్, అంతర్గా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు గురువారం పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి సుల్తానాబాద్ ఎలిగేడు జూలపల్లి పట్టుభద్రుల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టభద్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు

### ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

### క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ , ఐపీఎస్.

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 108 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుంది అని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం లోని జెడ్ పి హెచ్ ఎస స్కూల్, గోదావరిఖని లోని సే క్రెడ్ హార్ట్ స్కూల్ మరియు మంచిర్యాల జోన్ పరిధిలో లక్షెట్టిపేట లోని స్కూల్ పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ . శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ..... పోలింగ్ కేంద్రాల వద్ద 163 %దీచీూ% సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 560 మందితొ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఇలాంటి అవాంఛనియా లేకుండా ముందస్తు జాగ్రత్తలు మరియు భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పట్టిస్తా భద్రత రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు. సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గొడవరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, లక్షెట్టి పేట్ ఎస్ఐ లు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్ ..

**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్ )**



కరీంనగర్ -నిజామాబాద్ -అదిలాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ (బాలుర )నందు ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు సాగింది. ఉదయం పూట నెమ్మదిగా సాగిన పోలింగ్, మధ్యాహ్నం సరికి జోరు అందుకుంది. 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అనుమతి ఇస్తున్నారు. హుస్నాబాద్, అక్కనపెట్,కోహెడ, బెజ్జంకి, మండలాలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 74.36 శాతం. అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 94.13 శాతంగా పోలింగ్ నమోదయింది. -ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి పొన్నం. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ (బాలుర )నందు ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టభద్రులు అందరి విధిగా ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ ఆధారంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపిదే విజయం

### -కుట్రలకు కాంగ్రెస్ కేరాఫ్ అడ్రస్..
### -డబ్బులు పంచినా కాంగ్రెసును నమ్మని ఓటర్లు..
### -బిజెపి కార్యకర్తలపై దాడులను ఖండిస్తున్నాం..
### -పోలీసుల ఏకపక్ష వైఖరి ఆక్షేపణీయం..
### -మూడు స్థానాల్లో విజయం కమలానిదే..
### -బిజెపి నేతలు గోమాసే శ్రీనివాస్, దుగ్యాల ప్రదీప్ కుమార్

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్**



కుట్రలు చేయడంలో మోసానికి పాల్పడటంలో దగాకు దిగడంలో కాంగ్రెసును మించిన పార్టీ మరొకటి లేదని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు కంటెస్టెడ్ నేత గోమాసే శ్రీనివాస్ ధ్వజమెత్తారు ఈ మేరకు గురువారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన రెండు పట్టాభద్రులు ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీ డబ్బులు పంచినప్పటికీ పట్టాభద్రుల ఓటర్లు ఆ పార్టీని తిరస్కరించారని ఎద్దేవా చేశారు డబ్బులతో ఎన్నికల్లో గెలవాలని చూసిన కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టారని సెటైర్లు వేశారు రేవంత్ సర్కారుపై వ్యతిరేకత420 హామీలు ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని కానీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలం అయ్యిందని ఇరువురు మండిపడ్డారు 12యేళ్ళ క్రితం దేశంలో ప్రధాని నరేంద్రమోదీ ద్వారా అభివృద్ధి శకం మొదలయ్యిందన్న ఆయన మోదీ పాలనతో రేవంత్ రెడ్డి సర్కారు పాలనను ప్రజలు పోల్చి చూస్తున్నారని పేర్కొన్నారు. రూ 12లక్షల70వేల వరకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు నుండి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ఒక మైలురాయిగా వారు స్పష్టం చేశారు జైళ్ళపాలయ్యింది బిజెపి కార్యకర్తలే తెలంగాణా రాష్ట్రంలో ఉపాధ్యాయ నిరుద్యోగుల సమస్యల పట్ల నిజాయతిగా ఉద్యమాలు చేసింది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలేనని ఉద్యమాల్లో భాగంగా అనేకమంది కార్యకర్తలను పోలీసులు హింసించి కేసులు పెట్టి జైళ్ళకు పంపించారని గుర్తు చేశారు పోలీసులను అడ్డం పెట్టుకొని చేసే అరాచకాలకు బిజెపి కార్యకర్తలు భయపడరని ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలో పోలీసులు చేసిన ఓవర్ యాక్షనుకు ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తమకు ఓటు వేసిన ఓటర్లకు సహకరించిన అభిమానులకు కష్టపడ్డ కార్యకర్తలు నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ స్మావేశంలో నాయకులు ఆరుముళ్ళ పోషం శిలారపు పర్వతాలు తంగేడ రాజేశ్వర్ రావు పొల్సాని సంపత్ రావు మేకల శ్రీనివాస్ కావేటి రాజగోపాల్ వేల్పుల రమేష్ ఓళ్లే తిరుపతి యెర్రోళ్ళ శ్రీకాంత్ ఉప్పు కిరణ్ రాకేష్ పెంజర్ల ఈర్ల శంకర్ గాదాసి సతీష్ బొడ్డుపల్లి అంజి పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన తల్లాడ లో పోలింగ్ నమోదు..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 27 (అక్షరంన్యూస్)**
నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగువెల్లి నర్సిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం తల్లాడ రింగ్ సెంటర్లో టిఎస్ యుటిఎఫ్ వండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ లాల్ సయ్యద్ తాళ్లూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్సాహంగా ఎన్నికల పోలింగ్ ను ముగించడం జరిగిందని తెలిపారు. ఈ పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి అత్యంత ఉత్సాహభరిత వాతావరణం లో 100% పూర్తి చేయడం జరిగింది అంటే 37 మంది ఓటర్ల గాను 37 మంది ఓటు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జీవీ నాగమల్లేశ్వరరావు రామదాసు టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు వ్డే వెంకటేశ్వరరావు మండల నాయకులు బి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టీఎస్ యుటిఎఫ్ శిబిరాన్ని సందర్శించి సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఎస్వీ రాఘవులు గుంటుపల్లి వెంకటయ్య సత్తెనపల్లి నరేష్ సంఘీభావం తెలియజేశారు.

## శ్రీ షిరిడి సాయి మందిరంలో కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 27 (అక్షరంన్యూస్)**



కనులారా తిలకించిన భక్తులుకళ్యాణం కమనీయం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వైరా శ్రీ షిరిడి సాయిబాబా మందిరం సాయి నగర్ లో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం లో బుధవారం రాత్రి శివ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాలు భాజా భజంత్రీలు నడుమ ఆదిదంపతుల కల్యాణోత్సవం షిరిడి సాయి మందిరం కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మందిరంలో ఏర్పాటు చేసిన మండపంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్ర ప్రకారం పూజ నిర్వహించారు. కళ్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లకు నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు ప్రత్యేక పట్టు వస్త్రాల సమర్పించారు అనంతరం అర్చకులు బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ తాటికొం డాల ఆదిత్య శర్మ శివపార్వతుల కళ్యాణం నిర్వహించి భక్తులకు సకల శుభాలు కలగాలని కళ్యాణం వేడుక విశేషాలను భక్తులకు వివరించారు ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పార్వతీ పరమేశ్వర కళ్యాణం తిలకించి పునీతులయ్యారు అత్యంత వైభవపీతంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకల్లో 15 మంది జంటలు పీటల మీద కూర్చొని కల్యాణం నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు దంపతులు కోశాధికారి లగడపాటి బోసు దంపతులు మాదినేని దుర్గ ప్రసాద్ సునీత దంపతులు నల్లమోతు వెంకటేశ్వరరావు దంపతులు మిట్టపల్లి జగన్ మహాలక్ష్మి దంపతులు రాయల జగదీష్ అన్నపూర్ణ దంపతులు రాయల వాసు రోజా దంపతులు నంబూరి భరత్ భవ్య శ్రీ దంపతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిపై దృష్టి క్షయ రహిత సమాజం కై కృషి. ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 27 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ సహకారంతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల మంగాపురం గ్రామపంచాయతీలో క్షయ వ్యాధి ఉన్న వారికి టిబి పరీక్షలు వైద్య శిబిరం నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నాము ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ మాట్లాడుతూ టీబీ వ్యాధి అనేది ఒక అంటూ వ్యాధి గాలి ద్వారా ఒకరు నుండి మరొకరికి వ్యాపిస్తుంది కావున క్షయ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి లక్షణాలు ఉన్నవాళ్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీ చికిత్స సూపర్వైజర్ వై.సురేష్, ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్, ఏఎన్ఎం అన్నపూర్ణ, అరుణిమ, ఆశ కార్యకర్త జయ పాల్గొన్నారు.

## తల్లాడ లో విద్యార్థులకు కంటి పరీక్షలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 27 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం లోని వివిధ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షల కోసం సత్తుపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు 24 మంది విద్యార్థులను తల్లాడ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మరియు ఆర్ బి ఎస్ కే టీం వైద్యులు డాక్టర్ శిరీష మరియు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తీసుకొని వెళ్లి వారికి కంటి పరీక్షలు నిర్వహించారు . విద్యార్థులకు కంటి అద్దంలు పంపిణీ చేశారు.

# చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలు..

**విద్య కాషాయికరణను ప్రతిఘటిద్దాం..ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ కునివాళి..**




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)**
చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానంపై పోరాడాలని విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని లిఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణలి పిలుపునిచ్చారుస్థానిక గురువారం నాడు గిరిప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి సందర్భంగా వారికి పూల మాలలు వేసి ఘననివాళి అర్పించారు
ఈ సందర్భంగా లిరావి శివరామకృష్ణలి మాట్లాడుతూ స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగం గా ఆంగ్లేయులపై . ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ అని ఆయన అన్నారు ఏళ్ల ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి చంద్రశేఖర్ ఆజాద్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని వారున్నారు జూలియన్ వాలాబాగ్. దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ. ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు నేటి విద్యార్థులు యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ నూతన నూతన విద్యా విధానం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ఉన్నదన్నారు విద్యను కాషాయకరణ చేసి ప్రభుత్వ రంగంలో విద్యను తొలగించి కార్పొరేట్ శక్తులకు విద్యారంగాన్ని అప్పచెప్పే ఆలోచన చేస్తుందన్నారు కేంద్రం ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి అమరవీరుల త్యాగాలు కించపరిచే విధంగా వక్రీకరిస్తున్నారని ధ్వజమెత్తారు మత చాందస వాద విధానాలు సామ్రాజ్య వాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఇంట్లో ఒక చంద్రశేఖర్ ఆజాద్ అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి లిఇటికాల రామకృష్ణలి జిల్లా సహాయ కార్యదర్శి వంశి జిల్లా నాయకులు నాగరాజు నరేష్ గోపి సాయి మనోజ్ వెంకటేష్ భరత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి..

**మిర్చి ఆహార పంటల జాబితాలో చేర్చాలి.. కనీస మద్దతు ధర క్వింటా కు రూ 25000 నిర్ణయం చేసి కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ కొనుగోలు కు కృషి చేయాలి..**
**రైతు ఉద్యమం లో కలిసి రావాలి.. శాసన మండలి సభ్యులు తాతా మధు కి అఖిల పక్ష రైతు సంఘాల ప్రతినిధులు వినతి..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 27 (అక్షరంన్యూస్)**
ఖమ్మం:- ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు కు, కనీస మద్దతు ధర క్వింటా కు రూ 25 వేల రూపాయలు నిర్ణయం చేసి కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ కొనుగోలు కు కృషి చేయాలి అని గురువారం శాసన మండలి సభ్యులు తాతా మధు కి అఖిల పక్ష రైతు సంఘాల ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో మిర్చి సాగు అవుతుంది అని మిర్చి రైతులకు వైరస్, తెగుళ్లు, నల్లి మూలంగా నష్టం జరిగింది అని మరోవైపు మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. అంతర్జాతీయ ఎగుమతులు పై ఆధారపడి మిర్చి సాగు చేయాల్సి వచ్చిన నేపథ్యంలో అంతర్జాతీయ ఎగుమతులు ఎగుడు దిగుడు పై రైతులకు సరైన అవగాహన లేకపోవడం, నూతన వైరస్, తెగుళ్లు, వాతావరణ మార్పులు మూలం గా సంభవిస్తున్న నష్టం , సరైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు ధరల నియంత్రణ లేకపోవడం రైతులను బలితీసుకుంటున్న పరిస్థితుల్లో సమగ్ర మిర్చి సాగు విధానం రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది అన్ని, మిర్చి పంట ను ఆహార పంట గా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల పంటల జాబితాలో మిర్చి పంట చేర్చి కింటాకు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని , ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని, మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు కు ప్రత్యేక కృషి చేయాలి అని కోరారు. మార్చి 3 కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా కు మద్దతు ఇవ్వాలని కోరారు.రైతు సంఘాల ప్రతినిధులు బొంతు రాంబాబు, మాది నేని రమేష్,కొండపర్తి గోవిందరావు, ఎస్ కె మీరా, చుంచు విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా వెంకటేశ్వరరావు ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 27 (అక్షరంన్యూస్)**
వైరా నియోజకవర్గం ఏన్కూర్ మండలం జన్నారం గ్రామానికి చెందిన గుత్తా వెంకటేశ్వరావు తండ్రి అనంతరామయ్య నారోగ్యంతో మరణించగా గుత్తా వెంకటేశ్వరరావు ని ఏన్కూర్ మండలం జన్నారం గ్రామంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాత మధుసూదన్ , మాజీ సీనియర్ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య వారి తో కలసి పరామర్శించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబువారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరామయ్య మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నాయకులు పొన్నం హరికృష్ణ, ముత్యాల వెంకటప్పారావు, చుంచు విజయ కుమార్, యండ్రాతి మోహన్ రావు, సేవ్యా నాయక్ మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## మార్చి 3 కలెక్టరేట్ ఎదుట మిర్చి రైతులు ధర్నా జయప్రదం చేయాలి..

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , మండల కార్యదర్శి మందా సైదులు.**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 27 (అక్షరంన్యూస్)**
మధిర:- ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి,కింటాకు రూ 25 వేల మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి అని డిమాండ్స్ సాధన కోసం మార్చి 3 ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతు సంఘాలు సంయుక్తం పిలుపు మేరకు రైతులు ధర్నా జయప్రదం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం మండల కార్యదర్శి మందా సైదులు కోరారు . గురువారం మధిర మండలం సిరిపురం గ్రామాలలో మిర్చి రైతులు సమావేశాలు నిర్వహించారు ,ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి మందా సైదులుమాట్లాడుతూ మిర్చి ధర రూ 25 వేల రూపాయలు నుంచి రూ 13 వేల రూపాయలుకి పడిపోయి మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటా కు రూ 25 వేల మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. మిర్చి సాగు రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని కోరారు.మిర్చి బోర్డు ఏర్పాటు, మద్దతు ధర ప్రభుత్వ కొనుగోలు డిమాండ్ సాధన కోసం మార్చి 3 కలెక్టరేట్ ఎదుట రైతులు భారీ ప్రదర్శన జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు , రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ మందడపు ఉపేందర్,వీరచారి, రంగారావు, రాజేష్ ,రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు నియోజకవర్గం లో నిర్మించిన మజీతే థక్వ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా మైనార్టీ నాయకులు మొహమ్మద్ అయుబ్..



**వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / ఫిబ్రవరి 27 / అక్షరం టౌన్ న్యూస్ -:**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 20 వ డివిజన్ యందు గురువారం నూతనంగా నిర్మించిన మజీతే థక్వ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ జిల్లా మైనార్టీ నాయకులు మొహమ్మద్ అయుబ్ మాట్లాడుతూ డబ్బులే పరమావధిగా జీవిస్తున్న ఈ రోజులలో ఒక మసీదు నిర్మాణం చేయడం నిజంగా చాలా గొప్ప కార్యక్రమమని ఈ మసీదు నిర్మాణంలో భాగస్వాములైన అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ. మసీదు నిర్మాణంలో సహకరించిన వరంగల్ తూర్పు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి వర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన అందరికీ మరియు వరంగల్ నగరంలోని ముస్లిం పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్యేకంగా ఇట్టి పుణ్య కార్యక్రమానికి ఆవ్వానించి తనను సన్మానించిన మజీద్ థక్వ కమిటీకి మహమ్మద్ అయూబ్ ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపినారు.




## ఇన్ఫోసిస్‌కు మరో కీలక ఉద్యోగి గుడ్‌బై..


### ప్రెసిడెంట్ మోహిత్ జోషీ రాజీనామా




దిల్లీ: ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ నుంచి నెలల వ్యవధిలో మరో ఉన్నతాధికారి వైదొలిగాడు. సంస్థ ప్రెసిడెంట్ మోహిత్ జోషీ తన పదవికి రాజీనామా చేశాడు. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీకి కంపెనీ శనివారం సమాచారమిచ్చింది. "ఇన్ఫోసిస్ అధ్యక్షుడు మోహిత్ జోషీ నేడు రాజీనామా చేశారు. మార్చి 11 నుంచి ఆయన సెలవులో ఉండనున్నారు. జూన్ 9, 2023.. కంపెనీలో ఆయన చివరి పనిదినం" అని సంస్థ తన ప్రకటనలో వెల్లడించింది. ఇన్ఫోసిస్ ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్/లైఫ్ సైన్సెస్ బిజినెస్‌కు నేతృత్వం వహిస్తున్న మోహిత్ జోషీ .. 2000 సంవత్సరంలో సంస్థలో చేరారు. రెండు దశాబ్దాలకు పైగా సంస్థలో విభిన్న స్థాయుల్లో పనిచేశారు. ఎడ్జ్‌వర్వ్ సిస్టమ్స్‌కు ఛైర్మన్‌గానూ వ్యవహరించారు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సుకు కంపెనీ తరఫున జోషీ హాజరయ్యారు. ఆ సమయంలో ఆయన రాజీనామా వార్తలు బయటకు వచ్చాయి. ఆ తర్వాత గోవాలో జరిగిన ఇన్ఫీ లీడర్‌షిప్ సమావేశంలో ఆయన పాల్గొనకపోవడం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లైంది.

ఇన్ఫీని వీడిన జోషీ.. మరో టెక్ సంస్థ టెక్ మహీంద్రాలో చేరారు. ఈ మేరకు టెక్ మహీంద్రా శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. జోషీని.. తమ నూతన మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పేర్కొంది. ప్రస్తుత టెక్ మహీంద్రా ఎండీ, సీఈఓ సీపీ గుర్నానీ.. ఈ ఏడాది డిసెంబరు 19న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజున జోషీ.. గుర్నానీ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నట్లు సంస్థ తమ ప్రకటనలో తెలిపింది.కాగా.. ఇటీవల కాలంలో ఇన్ఫోసిస్ ను వీడిన రెండో కీలక వ్యక్తి ఈయన. అంతకుముందు గతేడాది అక్టోబరులో కంపెనీ ప్రెసిడెంట్‌గా ఉన్న రవి కుమార్ ఎస్ తన పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఆయన కాగ్నిజెంట్‌లో చేరి సీఈఓగా బాధ్యతలు చేపట్టారు.

# 10 రోజుల ముందే షేర్లు అమ్మేసిన సిలికాన్ వ్యాలీ బ్యాంక్ చీఫ్



అమెరికా సహా ఇతర మార్కెట్లలో బ్యాంకింగ్ స్టాక్స్ పతనానికి కారణమైన సిలికాన్ వ్యాలీ బ్యాంక్ విషయంలో మరో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. బ్యాంక్ సంక్షోభం తలెత్తడానికి కొద్ది రోజుల ముందే బ్యాంక్ చీఫ్, సీఈవో గ్రెగ్ బెకర్ తన షేర్లు అమ్ముకున్నారని తెలిసింది. ఎస్‌వీబీ మాతృ సంస్థ అయిన ఎస్‌వీబీ ఫైనాన్షియల్‌లో ఉన్న 3.6 బిలియ్ డాలర్ల విలువైన 12,451 షేర్లను ఫిబ్రవరి 27న విక్రయించారని ఆ గ్రూప్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. షేర్ల విక్రయానికి అనుమతి ఇవ్వాలని జనవరి 26నే నియంత్రణ సంస్థలను బెకర్ కోరినట్లు వెల్లడైంది. బ్యాంకింగ్ సంక్షోభానికి కొద్ది రోజుల ముందే బెకర్ తన షేర్లను విక్రయించడం చర్చనీయాంశమైంది. దీనిపై అటు బెకర్‌గానీ, ఎస్‌వీబీ గ్రూప్ గానీ అధికారికంగా స్పందించలేదు. బ్యాంకులో వాటాల విక్రయం ప్రతిపాదన గురించి బెకర్‌కు ముందే తెలుసా అనేదీ తెలియరాలేదు. ఎవీబీ ఫైనాన్షియల్ గ్రూప్ అనుబంధ సంస్థ అయిన సిలికాన్ వ్యాలీ బ్యాంక్.. టెక్ ఆధారిత వెంచర్ క్యాపిటల్ ఫండ్‌లకు నిధులు సమకూరుస్తుం టుంది. నష్టాలను పూడ్చుకోవడం, పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేసేందుకు 21 బిలియన్ డాలర్ల సెక్యూరిటీలను విక్రయించడంతో పాటు 2.25 బిలియన్ డాలర్ల వాటా విక్రయాన్ని నిర్వహించనున్నట్లు ఎస్‌వీబీ ఫైనాన్షియల్ గ్రూప్ గురువారం ప్రకటించింది. నికర వడ్డీ ఆదాయాల్లో భారీ క్షీణత నమోదు కావచ్చనీ పేర్కొంది. దీంతో బ్యాంకు డిపాజిట్లలో అధిక మొత్తం ఉపసంహరణకు గురయ్యాయి. గురువారం ఏకంగా ఎస్‌వీబీ ఫైనాన్షియల్ గ్రూప్ షేర్లు ఏకంగా 60% క్షీణించడంతో 80 బిలియన్ల డాలర్ల నష్టం వచ్చింది. శుక్రవారం ట్రేడింగ్‌ను నిలిపివేయడంతో పాటు బ్యాంక్‌ను అక్కడి నియంత్రణ సంస్థలు మూసివేశాయి. ఆస్తులనూ జప్తు చేశాయి. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ సంక్షోభంపై ట్విటర్ సీఈవో ఎలాన్ మస్క్ స్పందించారు. సంక్షోభంలో ఉన్న బ్యాంక్‌ను కొనుగోలు చేసేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. ఎస్‌వీబీని డిజిటల్ బ్యాంక్‌గా మారుస్తానంటూ ట్వీట్ చేశాడు. 'ఎస్‌వీబీని ట్విటర్ కొనుగోలు చేసి డిజిటల్ బ్యాంక్‌గా మార్చాలి' అంటూ ఎలక్ట్రానిక్ కంపెనీ రేజర్ సీఈవో మిన్-లియాంగ్ టన్ ట్వీట్ చేయగా.. అందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎలాన్ మస్క్ బదులిచ్చారు.

## 13.73 లక్షల కోట్లకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు

దిల్లీ: దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు గతేడాదితో పోలిస్తే 17 శాతం మేర పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.13.73 లక్షల కోట్లు వసూళు జరిగాయి.పూర్తి సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం ఈ మొత్తం 83 శాతంతో సమానమని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలిపింది. పర్సనల్ ఇన్‌కమ్ ట్యాక్స్, కార్పొరేట్ ట్యాక్స్‌లను ప్రత్యక్ష పన్నులుగా వ్యవహరిస్తారు. గతేడాది ఏప్రిల్ 1 నుంచి మార్చి 10 వరకు స్థూలంగా మొత్తం రూ.16.68 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్నుల వసూళ్లు జరిగాయి. అందులో రూ.2.95 లక్షల కోట్ల రిఫండ్లు పోగా.. రూ.13.73 లక్షల కోట్లు నికరంగా వచ్చాయి. బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ మొత్తం 96.67 శాతంతో సమానం కాగా.. 2022-23 సంవత్సరానికి గానూ సవరించిన అంచనాల ప్రకారం వసూళ్లు 83.19 శాతంగా నమోదయ్యాయని సీబీడీటీ పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 20 రోజుల గడువు ఉంది.









## ఇలా చేసి చూడండి...

మనందరికీ ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవాలని ఉంటుంది. కానీ ఉద్యోగ బాధ్యతలతో అలసిసొలసే మనకు అది కొంచెం కష్టమైన అంశమే. అలాగని ఇంటీరియర్ డిజైనర్లు వచ్చి అలంకరించాల్సిన అవసరమేమీ లేదు. చిన్నచిన్న పద్ధతులు అవలంబించి కూడా కళాత్మకంగా మార్చుకోవచ్చంటూ నిపుణులు సూచనలు చేస్తున్నారు. ఆ సలహాలను మీరూ పాటించి చూడండి.. అందరిళ్లలాగే మనింట్లోనూ కుర్చీలూ మంచాలు లాంటి గృహోపకరణాలు సాధారణమైనవే ఉంటాయి కదూ! కానీ ప్రత్యేకత ఉట్టిపడుతూ అదనపు అందం సమకూరాలంటే ఆయా వస్తువుల్లో భిన్నమైన వాటిని ఎంచుకోవాలి. మామూలుగా టీపాయ్‌లు గుండ్రంగానో, చతురస్రాకారంగానో ఉంటాయి. మీరు సీతాకోక చిలుక ఆకృతిలో ఉన్నదాన్ని కొన్నారనుకోండి.. అదెంత విభిన్నంగా ఉంటుంది?! మీకు నచ్చడమే కాదు, ఇంటికొచ్చిన అతిథుల్ని ఇట్టే ఆకట్టుకుంటుంది. బంధుమిత్రుల ఇళ్లకు వెళ్లినప్పుడు లేదా అంతర్జాలంలో పురాతన సామగ్రిని పరిశీలించండి. వాటిల్లో మీకు నచ్చిన వాటిని సేకరించి మీ ఇంట్లో అలంకరించండి. అధునాతన వస్తువులతో ముచ్చటగొలిపే మీ ఇంట్లో ఆ యాంటిక్ పీసెస్ చేరి అందాలు ద్విగుణీకృతమవుతాయి. చిన్న రాజభవనాన్ని తలపిస్తుందంటే అతిశయం కాదు. ఎక్కువ స్థలం ఆక్రమించని తరహా కుర్చీలను ఎంచుకోండి. అవెంతో ఆకర్షణీయంగా ఉంటాయి. బరువుండవు కనుక ఇల్లు తుడిచేటప్పుడు పక్కకు తీయడం, వేరే గదిలోకి తీసుకెళ్లడం సులువవుతుంది. వాటిని శుభ్రపరచడమూ తేలికే. కిటికీల్లో వస్తువులు పేరుస్తుంటే శోభ తగ్గడమే కాదు, తలుపులు తెరవడం కష్టమవుతుంది. కిటికీలు తెరిచి గాలీ వెలుతురుని లోపలికి ఆహ్వానిస్తే ఇల్లు కాంతివంతంగానూ ఉంటుంది, మన ఆరోగ్యమూ పదిలంగా ఉంటుంది.

## అక్కడ ఎలా పెరుగుతారంటే...!



పిల్లలే రేపటి పౌరులు. వారు ఆరోగ్యంగా ఉండాలన్నా, క్రమశిక్షణ, బాధ్యత కలిగిన వ్యక్తులుగా మెలగాలన్నా వారి పెంపకం బాగుండాలి. తల్లిదండ్రులైనా కోరుకునేది అదే కదా! అయితే, ఒక్కోదేశంలో ఒక్కో రకంగా పిల్లల్ని పెంచుతుంటారు. కొన్నింటి గురించి మనమూ తెలుసుకుందామా!వియత్నాంలో తల్లిదండ్రులు పిల్లలకు తొమ్మిది నెలలు వచ్చే సరికి డైపర్లు వేయడం మానేస్తారు. వారికి కాలకృత్యాల అవసరమొస్తే చాలు చిన్నగా ఈల వేయడం నేర్పిస్తారట. నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్ దేశాల్లో గడ్డకట్టే చలిలోనూ పసిపిల్లలను సైతం కాసేపు బయట తిప్పుతారు.

ఇలా చేస్తే వారు స్వచ్ఛమైన గాలి పీల్చుకోగలుగుతారనీ, జలుబు బారిన పడకుండా ఉంటారని వారి నమ్మకం.మనం సాధారణంగా పిల్లలకు ఆకలేస్తుందేమోనని ఆలోచిస్తూ తరచూ ఏదో ఒకటి పెడుతూ ఉంటాం. కానీ, ఫ్రాన్స్, దక్షిణ కొరియాలో ఎంత చిన్నపిల్లలైనా సరే వారా పని చేయరు. పెద్దవాళ్లు ఎప్పుడు తింటే అప్పుడే వాళ్లతో కలిసి భోజనం చేయాలి. అది వాళ్లలో క్రమశిక్షణ పెంచుతుందని వారి నమ్మకం. అంతేకాదు, చిన్నారులు తినడంలో ఎంచుకోవడం కంటే అన్నీ తినగలిగే అలవాటు చేసుకుంటారని వారు భావిస్తారు. మనలాగే జపాన్‌లో కూడా చిన్నపిల్లలను పక్కన పడుకోబెట్టుకోవడం సాధారణం. దానివల్ల వారిలో ధైర్యం పెరిగి స్వతంత్రంగా ఉండగలరని భావిస్తారు. అయితే అమెరికాలో ఇలా చేయడం వల్ల పిల్లలు ప్రతి దానికీ ఇతరులపై ఆధారపడతారని నమ్ముతారు. అలానే జపాన్‌లో చిన్నారులు స్వతంత్రంగా ప్రజా రవాణా వ్యవస్థల్ని ఉపయోగిస్తారు. దాన్ని పెద్దలు చిన్నప్పటి నుంచే అలవాటు చేస్తారు. స్వీడన్‌లో పెద్దవారితో పాటూ కుటుంబానికి సంబంధించిన అన్ని నిర్ణయాల్లో పిల్లల అభిప్రాయం తీసుకుంటారు. దీనివల్ల సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటవుతుంది.

## కొత్తిమీరతో ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా.. తెలిస్తే అస్సలు వదలరు..



కూరల్లో కొత్తమీర వేయడం వల్ల దాని రుచి అద్భుతంగా ఉంటుంది. కొత్తమీరను వివిధ రకాలుగా వాడతారు. కొందరు క్రీస్ తయారుచేయడంలో ఉపయోగిస్తే..మరికొందరు దానితో పచ్చడి పెట్టుకుని తింటారు. ధనియాల గింజలను భూమిలో పాతిపెడితే కొత్తమీర మెలుస్తుంది. కొత్తిమీరలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతేకాకుండా దీనిలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. కొత్తిమీరను వంటకాల్లోనే కాకుండా ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. కొత్తిమీర మొక్క కాండంలోనూ, ఆకుల్లోనూ, గింజల్లోనూ ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. కొత్తమీర తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.కొత్తమీరలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో విటమిన్లుతోపాటు కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, సోడియం మరియు మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. ఈ పోషకాలు మన శరీరాన్ని ఫిట్‌గా ఉంచడంతో పాటు మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.కాలేయ సంబంధిత సమస్యలకు కొత్తిమీర చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొత్తిమీర ఆకులలో తగినంత ఆల్కలాయిడ్స్ మరియు ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి పిత్త రుగ్మతలు మరియు కామెర్లు వంటి కాలేయ వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి.కొత్తిమీర తినడం వల్ల జీర్ణవ్యవస్థలో ఆటంకాలు మరియు ప్రేగు సంబంధిత వ్యాధుల నుండి ప్రజలు ఉపశమనం పొందుతారు.కొత్తిమీరలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ డ్యామేజ్ ను నివారిస్తాయి. కొత్తిమీరను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.కొత్తిమీర తీసుకోవడం వల్ల శరీరంలోని అనవసరమైన సోడియం మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. దీంతో ఇది చెడు కొలెస్ట్రాల్ మరియు రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.ఆహారంలో కొత్తిమీరను ఉపయోగించడం వల్ల రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. మధుమేహం కంట్రోల్ లో ఉంటుంది.

## టూర్ ప్లాన్ చేసేయండి..

మొన్నేగా పండక్కి వెళ్లొచ్చామంటారా? ఇంట్లో వాళ్లంతా ఆనందించారు సరే! మరి మన సంగతో? ఇల్లు శుభ్రం చేయటం, పిండి వంటలు, అతిథుల హడావుడితో బాగా అలసిపోయాం. తిరిగి రోజువారీ పనులు రానే వచ్చాయి. పైగా పిల్లల పరీక్షలూ దగ్గర పడుతున్నాయి. వీటన్నింటి నుంచీ వాళ్లనీ, మనల్నీ సిద్ధం చేయాలంటే ఒక టూర్ తప్పనిసరే! ఆహ్లాదభరితంగా సాగే ప్రాంతాన్ని ఎంచుకుంటే ఇంట్లో పిల్లలు, పెద్దలు అందరూ ఆస్వాదించగలు గుతారు. దూరప్రాంతాలకు ప్రయాణం చేయటం కూడా సరదాగా అనిపిస్తుంది. ట్రావెలింగ్‌లో ఎన్నో కొత్త అనుభవాలను పోగుచేసుకోవచ్చు. కొండలు, నదులు, ప్రకృతి ఒడిలో గడిపేలా చూసుకుంటే మీతోపాటు పిల్లల్లో గూడుకట్టుకున్న ఒత్తిడి దూరమవుతుంది. పిల్లల వయసును బట్టి, ఆటలు, మెదడుకు మేత పెట్టేలా, ఆనందాన్ని నింపేలా కొత్తగా ప్రయత్నించే అవకాశమున్నవి చూసుకుంటే వాళ్లూ ఆస్వాదించగలుగుతారు. అక్కడికెళ్లినా మీమీదే భారం పడేలా ఉంటే వెళ్లకపోవడమే మేలు. కాబట్టి, పెద్దవాళ్లని చూసుకోవడం, వంట మీరే చేయడం లాంటి పనులుండొద్దు. మరీ పెద్దవాళ్లయితే వాళ్లు సేదతీరేలా ఉండే ప్రాంతాలను ఎంచుకోవాలి. ఖర్చు భయముంటే బడ్జెట్‌లోనే పూర్తిచేయగల ప్రదేశాలను ఎంచుకుంటే సరి.



## పాము కాటుతో వ్యక్తి మృతి



చొప్పదండి /కరీంనగర్,ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం రాగంపేట గ్రామ అనుబంధ గ్రామము హామ్లెట్ గ్రామం అయిన బీరం రాజయ్య పల్లికి చెందిన ఎర్రం మల్లారెడ్డి తండ్రి పేరు కేశవరెడ్డి, వ్యవసాయం వృత్తి చేసుకునే నలభై నాలుగు సంవత్సరాల వయస్సు గల రైతు రేవల్లి శివారులో పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేయగా చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ఇంజక్షన్ వేపించుకొని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కరీంనగర్ కి తరలిస్తుండగా మార్గమధ్యంలో నగునూరు వద్ద చనిపోయినాడని, ఈయొక్క ఘటన గూర్చి మృతుని భార్య మంజుల (39) ఫిర్యాదు చేసినారని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## బ్రహ్మ దేవున్ని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 27/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని అ డవి లింగాల గ్రామ కుచ్చపై వెలసిన బ్రహ్మ దేవుణ్ణి గురువారం ఎల్లారెడ్డి మున్సిపల్ చై ర్మన్ కుడుముల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నా రు తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొ న్నారుఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లా డుతూ తమ గ్రామ శివారులో గల కుచ్చపై న వెలసిన బ్రహ్మ దేవున్నీ ప్రతిసంవత్సరం అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి బండ్లనుతిప్పుతూభక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ యనతోపాటు అడవి లిం గాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ రాజు గ్రామ యూత్ అధ్యక్షుడు కొరంపల్లి శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి సామెల్ సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి భిక్కనూ రు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లుసంజీవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొక్కొండగ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య మాజీ ఉప స ర్పంచ్ జీవన్ గౌడ్ రామానంద్ జీవన్ గౌడ్ సాయిలు నర్సింలు బాలరాజు సంతోష్ త దితరులున్నారు

## ఎల్లారెడ్డిలో ప్రశాంతంగా పోలింగ్

- బారులు తీరిన ఓటర్లు
- పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 27/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం గా ముగిశాయి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీ చర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోఎన్నికలుప్రశాంతంగా జ రిగాయి ఓటర్లు ఓటు హక్కును వినియో గించుకోవడానికి భారీ స్పందనతో బారులు తీరారు. పోలింగ్ కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ పరిశీలించారు ఈ సంద ర్భంగాఆయనమాట్లాడుతూ పోలింగ్ కేం ద్రం వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లే కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పో లింగ్ అధికారులకు సూచించారు. ఓటింగ్ సమయం4 గంటల వరకు ఉండగా ఓటర్లు బారులు తీయడంతో గేటు లోపల పోలింగ్ కేంద్రం వద్ద 66 మంది ఓటర్లకు ఓటు హ క్కును వినియోగించుకునే అవకాశాన్ని అ ధికారులు కల్పించారు గ్రాడ్యుయేట్ ఎమ్మె ల్సీ మొత్తం ఓటర్లు 827 ఓటర్లకు గాను 701 మంది ఓటుహక్కునువినియోగించు కున్నారు ఇందులో పురుషులు 505 స్త్రీలు 196టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం81 ఓటర్లకు గాను 76 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు ఇందులో పురు షులు 41 స్త్రీలు 35 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వ ద్ద ఎలాంటి సంఘటనలుజరగకుండా ఎల్లా రెడ్డి ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో పోలీసు లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు

## ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న యువకులు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్ : మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి ఈ మేరకు ఉదయం నుంచి యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మార్కండేయ నగర్‌లో అమావాస్య అన్నదానం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 27 / అక్షరం న్యూస్ :

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని మార్కండేయ నగర్ పోచమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు, నవోదయ యూత్ కమిటీ సభ్యులు అన్నారు. గురువారం అమావాస్య సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలోని పోచమ్మ ఆలయ అవరణలో కమిటీ, నవోదయ యూత్ కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అన్నదానం స్వీకరించడానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని అన్నదానం ను చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుతం ఈ అమావాస్య నుండి అన్నదాన కార్యక్రమం ప్రారంభించాము అని తెలిపారు. ఇకపై ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, కైరం కొండా శంకర్, శిరాందాస్ నరేందర్, కోట శ్యామ్, వర్కల చందు, నరేష్, నర్సింహా, నవోదయ యూత్ అధ్యక్షులు కోట పవన్, యూత్ కమిటీ సభ్యులు మల్లేష్, ప్రభాకర్, విజయ్, అరుణ్, శివ, భారత్, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



ఓదెల. /పెద్దపల్లి ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నిక కొరకు గురువారం పట్టబదులకు, ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ లకు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరిగే తీరును పరిశీలించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు వచ్చిన పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో ఓటింగ్ జరిగే తీరును తెలుసుకున్నారు అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి బిజెపి నాయకుల తో కార్యకర్తలతో ఓటు హక్కును వినియోగించుకునే తీరును అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు ఉన్నారు అదేవిధంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్ మండలంలో 73.05% నమోదు





ఓదెల. /పెద్దపల్లి ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్ ) హోరాహోరి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఎత్తుకు పైఎత్తురు చేసుకుని ఓటు హక్కు ఉన్న బట్టభద్రలను తమ వైపు తెంపుకోవడం కోసం ఇరు పార్టీల నాయకులు పెద్ద సాహసం చేశారని చెప్పొచ్చు విమర్శలు పలు విమర్శలపై ఎన్నికల పోరు నిర్వహించారు అదేవిధంగా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వట్టభద్రలు తమ ఓటు హక్కును వినియోగించి సంతోషాన్ని వ్యక్తం చేశారు ఓదెల మండల లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాలను నిర్వహించారు మండలంలోని వివిధ గ్రామాలలో పట్టభద్రులు, ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ కు సంబంధించిన ఓట్లు వేయటానికి ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో ఓట్లు వేయటానికి బూతులు నిర్వహించగా బూతుల వారిగా బూత్ నెంబరు 251లో ఓట్లు 1105 కు గాను 811 ఓట్లు పోలయ్యాయి బూత్ నెంబర్ 252 లో 691 ఓట్లకు 501 ఓట్లు పోలయ్యాయని మొత్తం పట్టభద్రుల ఓట్లు 1796 గాను 1312 ఓట్లు పోలయ్యాయని ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ ఓట్లు 50 ఉండగా 47 ఓట్లు పోలయ్యాయని మండలంలో ఉన్న పట్టభద్రుల ఓట్లు 73.05 శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల పర్యవేక్ష అధికారులు కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వరరావు ఓదెల తహసిల్దార్ సునీత తెలిపినారు ఎన్నికలు ప్రశాంతంగా ముగియటానికి సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ గౌడ్ పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేసినారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు...

- పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 163బిఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు
- కట్టుదిట్టమైన భద్రత చర్యలు...
- పొలింగ్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతుందని, పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నగరంలోని రిక్కబజార్ స్కూల్ జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉండకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. పోలింగ్ ముగిసిన ఆనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూంలకు సురక్షితంగా తరలించే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో 7 గురు ఏసీపీలు, 16 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు 470 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తుకు విధులు నిర్వహిస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి మాజీ మంత్రి హరీష్ రావు నీకు లేదు ..

### తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 27 (అక్షరంన్యూస్)

ఎస్ బిఎల్ బి సి%వా% దగ్గరకు హరీష్ రావుబృదం వెళ్లి హడావిడి చేసి పత్రికలకు ఫోజు ఇవ్వడం కాదు ..కాళేశ్వరం నిర్మాణ దశలో ఏ ఒక్క మీడియా నైనా ఒక్క మీడియా ప్రతినిధినైనా అక్కడకి అనుమతి ఇచ్చారా..కిలో మీటర్ల దూరంలో ఆపేసిన చరిత్ర మీది దీనిపై చర్చకు సిద్ధమా ...మీరు ఏ సమన్వయం తో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారో చెప్పాలి అంత సమన్వయం తో నిర్మించిన కాళేశ్వరం ఎందుకు కూలిపోయిందో హరీష్ రావు చెప్పగలడా ? దాని పై చర్చకు సిద్ధమా?3.దేశం లో ఉన్న అనుభవం ఉన్న అన్ని రంగాల రెస్క్యూ టీమ్స్ ను పిలిపించి యుద్ధ ప్రాతిపదికన పని చేయిస్తుంటే ఏమి చేయాలో అర్థం కాక చేష్టలు ఉడికి కోడు గుడ్డు పై ఈకలు పని హరీష్ రావు పెట్టుకున్నాడు..దానిలో భాగమే సమన్వయం లేదు అని హరీష్ రావు మాట్లాడుతున్నాడు..ప్రతిది రాజకీయం చేయడం శవాల పై పేలాలు ఏరుకోవడం బీఆర్ ఎస్ పరిపాటి అయ్యింది..ప్రమాదం జరిగింది రిస్క్యూ టీమ్స్ రౌండ్ థి క్లాక్ కష్టపడుతున్నారు నిరంతరాయంగా మంత్రులు అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు..మీడియా పారదర్శికంగా ఎప్పటికప్పుడు రిపోర్టింగ్ చేస్తుంది..అక్కడకు వెళ్లి హడావిడి చేసి వారి పనికి ఆటంకం కలిగించకూడదని ఇంకిత కూడా లేకుండా పైగా ఆయన ఇరిగేషన్ మంత్రిగా పనిచేసినటువంటి వ్యక్తి. మాజీ మంత్రులను ఎమ్మెల్యేలను వెంటబెట్టుకొని మంది మార్బలంతో వెళ్లి హడావుడి చేయడమే కాకుండా రోడ్డుపై బైఠాయించడం సిగ్గుచేటు. మీరు ఏ నిపుణులు అడిగి కాలేశ్వరం ప్రాజెక్టు కట్టారో ఎందుకు కూలిపోయిందో చెప్పగలరా? లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో ప్రాణాలు పోలేదా? ఏది పడితే అది మాట్లాడడం హరీష్ రావు కి అలవాటుగా మారిందితెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం కష్టపడుతున్నటువంటి ప్రజల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీని గాని కాంగ్రెస్ పార్టీ నాయకులను గాని విమర్శించే స్థాయి మీకు లేదని ఎద్దేవా చేశారు

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి .. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)

జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం తీర్దాల సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, స్వామి వారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చిలక గ్రామంలో సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ..



- ముఖ్య అతిథిగా హాజరై భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,
- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుబాదావత్ సైదులు నాయక్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా /27 (అక్షరంన్యూస్)

కొనిజర్ల మండల పరిధిలోని ఉప్పల్ చిలక గ్రామంలో నందు సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , ఉప్పల చిలక

గ్రామ మాజీ సర్పంచ్, మండల మాజీ అధ్యక్షుడు , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి బంజారా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలిక గ్రామ ప్రజలు ..ఈ వారి ఆశీసులు తీసుకొని భోగ్ బండార్ కార్యక్రమంలో నాయకులతో కలసి పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్య దైవం దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి బంజారాలు సన్మార్గంలో నడుచుకోవాలని అనేక బోధనలు చేసి వారి మనుగడ ఎలా సాగించాలో తెలియపరిచిన గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ ని సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి పల్లెలో నిర్వహించాలని తీసుకున్న నిర్ణయానికి చాలా సంతోషంగా ఉండాలని బంజారా ఐక్యలతో ఉండే సేవాలాల్ కి మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూరజ్, సెక్షన్ ఆఫీసర్ మదన్, గుగులోతు నాగేశ్వరరావు, బాలు, నరసింహారావు, శ్రీను, సంతు, మంగ్య, గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి.....





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో ప్రజలకు అండగా ఉంటాం..
- కుక్కల బెడద సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు.
- ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)

నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ లబ్ధిదారులు నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం, రేపల్లెవాడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రణాళిక వివరాలను కలెక్టర్ లబ్ధిదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామంలో రైతులు ఎటువంటి పంటలు పండించుకుంటు న్నారు, దిగుబడి ఎంత వస్తుంది, గ్రామాల్లో ఇతర సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఇందిరమ్మ ఇండ్లు ఎలా కట్టుకోవాలి అనే స్వేచ్ఛ పూర్తిగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిందని అన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పూర్తి స్థాయిలో సమర్థతతో వినియోగిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేయాలని అన్నారు.

ఇంటి నిర్మాణం ప్రణాళిక, ఎంత ఇసుక అవసరం, ఎంత సిమెంట్, ఇటుక కావాలి మొదలగు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే మేస్త్రీలు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని, నాణ్యతతో కూడిన పరికరాలు తక్కువ ధరకు కొనుగోలు చేసేలా చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. ఏన్కూరు మండల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం జరుగుతుందని, అక్కడ చూసి అవసరమైన వారు నేర్చుకోవాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును దుర్వినియోగం చేసుకోకుండా నాణ్యతతో ఇండ్లు నిర్మించుకునేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు.

మనం కట్టుకునే ఇంటిలో చార్జింగ్ పాయింట్స్ ఎక్కడ పెడుతున్నాం, మిక్సీ పెట్టుకోవడానికి కేబుల్ ఎక్కడ ఉంటుంది వంటి ప్రతి అంశాన్ని కూడా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి చిన్న అంశంలో మనం శ్రద్ధ వహించి ఇంటి నిర్మాణం చేస్తే ఆశించిన బడ్జెట్లో మంచి ఇల్లు మనకు సిద్ధమవుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణానికి తక్కువ ధరతో ఇసుక తరలించేలా చూడాలని అన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు తోడ్పాటు అందిస్తామని అన్నారు.

సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రేపల్లె వాడ గ్రామంలో కుక్కల సమస్య గురించి తెలుసుకున్న కలెక్టర్ వీధి కుక్కలను పట్టుకొని ఖమ్మంలో ఉన్న ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ లో వాటికి ఆపరేషన్ చేయించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడివో రమేష్, రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## పి అండ్ టి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 27 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టీ కాలనీ లో అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కార్పొరేషన్ కమిషనర్ను కాలనీ అసోసియేన్ మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు గురువారం కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన స్థానికంగా నెలకొన్న సమస్యలను మున్సిపల్ సిబ్బందికి వివరించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా అనేక పనులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. స్థానికంగా పి అండ్ టి కాలనీ, ఐబి మాల్, డి బ్లాక్ సక్సెస్ స్కూల్, సి బ్లాక్ ప్లాటినం అపార్ట్, బి బ్లాక్ మస్జిద్ అలంగీర్ వద్ద హైమాస్ట్ లైట్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అంతే కాకుండా స్థానికంగా దోమలు విపరీతంగా పెరిగిపోయాయని ఈ మేరకు వాటి నివారణకు వాగించే పట్టాలని కోరారు. రంజాన్ పండుగ నేపథ్యంలో నర్సారెడ్డి కాలనీలో ప్రతివారం స్వీపింగ్ పనులను చేపట్టాలని కోరామని అన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాజా, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## పి అండ్ టి కాలనీలో సమస్యలను పరిష్కరించాలని డిఈని...




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 27 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టి కాలనీలో పెండింగ్లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపాలని డిఈ యాదగిరిని కాలనీ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నదీమ్ ఆధ్వర్యంలో డిఈని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నదీం మాట్లాడుతూ.. స్థానికంగా పెండింగ్లో ఉన్న సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. పెండింగ్లో ఉన్న పనుల కారణంగా నీటి సరఫరా సరిగా లేదని అన్నారు. ఈ మేరకు పనులను పూర్తి చేసి మంచినీటి సదుపాయాన్ని చేరువ చేయాలని కోరినట్లు వివరించారు. ఈ మేరకు యాదయ్య సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ మేరకు కాలనీ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల 122 బూత్ ని వైరాలో సందర్శించిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 27 (అక్షరంన్యూస్)

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వైరా మండలం 122వ బూత్ ని సందర్శించినబిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు శ్రీదేవికి వాసుదేవరావు , సన్నె ఉదయ్ ప్రతాప్ భూక్య శ్యామ్ రాథోడ్ , నెల్లూరి కోటేశ్వరరావు , చావా కిరణ్ వేల్పుల సుధాకర్ , వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ దుందుకూరి కార్తీ ఏపూరి శ్రీనివాస్ కోసూరు గోపాలకృష్ణ దోసపాటి కళ్యాణ్ ఓర్సు శ్రీను పల్లె పోగు వెంకటేష్ యాదవ్ దోస్పాటి కళ్యాణ్ చింతనిప్పు రామారావు చెరుకూరు కృష్ణారావు రంగు రమేష్, వల్లెపు అనిల్, కూరగాయలు దిలీప్, వాంకుడోత్ శ్రీను నాయక్, పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి..
- ప్రతి రోజూ కనీసం ఒక గంట సేపు క్రీడల్లో పాల్గొనాలి..
- విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి..
- ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)

విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, లక్ష్య సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెంటరీ, హాల్, కిచెన్, భోజనశాల, ప్రహారీ గోడ, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. రాబోయే ఇంటర్, 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధమవుతున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి గదిలోకి వెళ్లి, విద్యార్థులను పరీక్షల సన్నద్ధత పై చైతన్యపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు.




రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయం లేచి చదువుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం అల్పాహారం నుండి మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ ఇస్తున్నది, ఎలా ఉంది రుచికరంగా ఉంటుందా అడిగి తెలుసుకున్నారు. కరివేపాకు పారవేయకుండా భోజనంతోపాటు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా కనీసం ఒక గంట సమయం క్రీడలకు కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. క్రికెట్, ఫుట్ బాల్, బ్యాట్మెంటన్, వాలీబాల్ క్రీడలు ఆడేందుకు అవసరమైన కిట్లను శుక్రవారం వరకు గురుకులానికి అందజేయడం జరుగుతుందని అన్నారు.

విద్యలో రెగ్యులర్ గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. భయాన్ని జయించాలని, ఇందుకు ముందస్తు సన్నద్ధత, సానుకూల దృక్పథం ఉంటే భయం ఉండదని అన్నారు. ంసిడెన్షియల్ పాఠశాల, కళాశాల అంతా కలియ తిరిగి తెలంగాణ కావాల్సిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ బ్లాక్స్, 2 హాల్స్, గ్యాప్స్ ఉన్న ప్రహారీ గోడ నిర్మాణానికి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపిడివో రమేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## రాజమౌళిపై సంచలన కామెంట్స్

**ఆయన వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోట్**




టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు రాజమౌళి, ఆయన సతీమణి రమా రాజమౌళి వివాదంలో చిక్కుకున్నారు. జక్కన్న స్నేహితుడైన యు.శ్రీనివాస్ రావు రాజమౌళి టార్చర్ భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సుసైడ్ నోట్ రాయడంతో పాటు సెల్ఫీ వీడియో తీసి విడుదల చేయడం సంచలనంగా మారింది. రాజమౌళిది నాది 34 ఏళ్ళ స్నేహం. ఈటీవీలో రాజమౌళి శాంతి నివాసం సీరియల్ చెయ్యక ముందు నుంచే మేం ఇద్దరం ఫ్రెండ్స్. ఈ విషయం అందరికి తెలుసు. యమదొంగ సినిమాకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నేను చేశాను. కానీ రాజమౌళి జీవితంలో ఒక మహిళ ప్రవేశించడంతో నన్ను దూరం పెట్టారు. ముందు రాజమౌళి..ఆ తర్వాత నేను ఆ అమ్మాయిని ప్రేమించానని తెలిపాడు అయితే కెరీర్ బిగినింగ్ టైమ్‌లో వివాదం ఉందన్న కారణంతో రాజమౌళి కోరిక మేరకు నేను ఆ అమ్మాయిని త్యాగం చేశాను. రాజమౌళి వల్లే 54 ఏండ్లుగా బ్యాచిలర్‌గా మిగిలిపోయాను. ఆయన నెంబర్ వన్ అవ్వడం కోసం నా జీవితాన్నే త్యాగం చేశాను. రాజమౌళి స్టార్ డైరెక్టర్ అయ్యాక ఈ విషయం ఎవరికైనా చెప్తానని.. నన్ను ఇండస్ట్రీలో లేకుండా చేశాడు. చివరకి నేను చనిపోయే దాకా తెచ్చాడు. పోలీసులు కేసు ఫైల్ చేసి రాజమౌళికి రమ రాజమౌళికి లై డిటెక్టర్ టెస్ట్ చెయ్యాలి అంటూ సుసైడ్ నోట్‌లో రాసుకోచ్చాడు. రాజమౌళి క్షుద్ర విద్యలని వచ్చని.. అతడికి అడ్డుగా వస్తారని అనుకున్న దర్శకులందరనీ పక్కకు తప్పించి తానే నెంబర్ వన్ డైరెక్ట్ అయ్యాడని తెలిపాడు.


## ఆస్కార్ విన్నర్ జీన్ హ్యాక్‌మాన్ మృతి



రెండు సార్లు అస్కార్ అవార్డు అందుకున్న జీన్ హ్యాక్‌మాన్.. అమెరికాలోని తన నివాసంలో శవమై తేలాడు. న్యూమెక్సికోలోని శాంటా ఫీ ఇంట్లో అతని మృతదేహాన్ని గుర్తించారు. ఆయన భార్య బెట్సీ అరకావా, కుక్క కూడా ఆ ఇంట్లో ప్రాణాలు కోల్పోయి ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. శాంటా ఫీ కౌంటీ పోలీసు అధికారి ఆడన్ మెండోజా ముగ్గురి మరణాలను ధ్రువీకరించారు. ప్రస్తుతం ఈ కేసు విచారణలో ఉన్నట్లు చెప్పారు. ద ఫ్రెంచ్ కనెక్షన్ చిత్రంలో నటించిన హ్యాక్‌మాన్‌కు ఆస్కార్స్‌లో బెస్ట్ యాక్టర్ అవార్డు దక్కింది. ఇక అన్‌ఫర్గీవన్ చిత్రంలో ఆయన బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ అవార్డు దక్కింది. ఆస్కార్స్‌తో పాటు రెండు సార్లు బాఫ్టా, నాలుగు గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకున్నాడు. జీన్‌హ్యాక్‌మాన్ 1930లో కాలిఫోర్నియాలో జన్మించారు. ఆయన వందకుపైగా పాత్రలు పోషించారు. ఏ కారణం చేత హ్యాక్‌మాన్ జంట ప్రాణాలు కోల్పోయిందో తెలియదని పోలీసు అధికారి చెప్పారు. 1970, 80 దశకాల్లో రిలీజైన సూపర్‌మాన్ చిత్రాల్లో ఆయన లెక్స్ లూథర్ పాత్రను పోషించారు. రన్ అవే జ్యూరీ, ద కన్వర్జేషన్, ద రాయల్ టీనెన్‌బౌమస్ లాంటి హిట్ చిత్రాలో ఆయన నటించారు. 2004లో చివరిసారి ఆయన వెల్కమ్ టు మూస్‌పోర్ట్ చిత్రంలో నటించారు. ఆయన ఆర్మీలో నాలుగున్నర ఏళ్లు పనిచేశాడు. మిలిటరీ తర్వాత కొన్నాళ్లు న్యూయార్క్‌లో చేశాడు. ఆ తర్వాత కెరీర్‌ను యాక్టింగ్ వైపు మళ్లించాడు.

## బాలీవుడ్ నటి అమీషా పటేల్‌కు చేదు అనుభవం





బాలీవుడ్ నటి అమీషా పటేల్‌కు చేదు అనుభవం ఎదురైంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివుడిని దర్శించుకునేందుకు ముంబై జుహూలోని ఓ శివాలయానికి వెళ్లారు అమీషా పటేల్. ఇక అమీషా పటేల్ వచ్చిందని తెలిసిన అక్కడి భక్తులు, బాబాలు ఒక్కసారిగా ఆమెని చూసేందుకు ఎగబడ్డారు. అమీషా ఆలయంలో పూజలు చేస్తున్న సమయంలో అమెతో ఫొటోలు దిగేందుకు ఫ్యాన్స్‌తో పాటు సాధువులు సైతం పోటీ పడ్డారు. ఒక్కసారిగా ఆమెను చుట్టుముట్టి ఫొటోలు తీసుకున్నారు. అయితే సెల్ఫీల కోసం జనాలు ఎగపడటంతో అమీషా చాలా ఇబ్బంది పడింది. అది గమనించిన టెంపుల్ సెక్యూరిటీ వారిని చెదరగొట్టే ప్రయత్నం చేయడంతో పాటు. అమీషాతో సెల్ఫీ దిగేందుకు ముందుకు వచ్చిన ఒక సాధువుని అక్కడి నుంచి లాక్కెల్లారు. ఇక బాబా నుంచి తనను రక్షించినందుకు టెంపుల్ సెక్యూరిటీ సిబ్బందికి అమీషా పటేల్ కృతజ్ఞతలు తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే గదర్ 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది అమీషా పటేల్.

# క్రీడోదయం

## నేను ఇతరులతో అంత కలివిడిగా ఉండలేను

**మైదానం నుంచి వచ్చాక నా లోకంలో నేను ఉంటా**

**మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ**



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో జరిగిన సంఘటనను తాజాగా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ గుర్తు చేసుకున్నాడు. తను ఇతరులతో అంత కలివిడిగా ఉండలేనని, క్రికెట్ మైదానం నుంచి బయటకు వచ్చాక తన లోకంలో తను ఉంటానని చెప్పుకొచ్చాడు. అయితే తన సహచరులకు సహాయం అవసరమైనప్పుడు మాత్రం తను టచ్ లోకి వస్తానని వెల్లడించాడు. నిజానికి ధోనీపై కొన్ని విమర్శలు ఉన్నాయి. తను క్రికెట్ ఆడే కాలం నుంచి కూడా, ఒక్కసారి మైదనాం నుంచి దూరమయ్యాక, సహచరులలకు, మాజీ ప్లేయర్లుకు కూడా ధోనీ అందుబాటులో ఉండేవాడు కాదని చిన్న కంప్లైంట్స్ ఉన్నాయి. ఇటీవల ఒక కార్యక్రమంలో ఒక ఫ్యాన్ అడిగిన ప్రశ్నకు ధోనీ పై విధంగా సమాధానమిచ్చాడు. ఇక 2022లో టెస్టు కెప్టెన్ గా కోహ్లీ దిగిపోయాక, ధోనీ ఒక్కడు మాత్రమే తనకు మెసేజీ చేశాడని కోహ్లీ గతంలో చెప్పుకొచ్చాడు. అప్పటి విషయాన్ని గురించి కోహ్లీ మాట్లాడుతూ.. 2022 కెప్టెన్సీ నుంచి దిగిపోయాక, కాస్త కష్టకాలంలో తాను ఉన్నట్లు భావించానని ఆ సమయంలో ఒక్క ధోనీ మాత్రమే మెసేజీ చేశాడని చెప్పుకొచ్చాడు. తన నెంబర్ చాలామంది దగ్గర ఉందని, అయితే టీవీల్లో, ఇంటర్వ్యూల్లో చాలా బాగా చెప్పే ఏ ఒక్కరూ కూడా తనను సంప్రదించలేదని వాపోయాడు. సలహాలు, సూచనలు అనేవి ముఖాముఖిగా కలిసి చెబితే బాగుంటుందని, అందరి ముందే చెబితే దానికి వ్యాల్యూ ఉండబోదని పేర్కొన్నాడు. తనకు సంబంధించిన ఏ విషయమైనా, సలహాలు సూచనలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని కోహ్లీ తెలిపాడు. తాను ఆట విషయంలోనే కాకుండా, జీవితంలోనూ నిజాయితీగా ఉంటానని కోహ్లీ చెప్పుకొచ్చాడు. ధోనీ, తన మధ్య స్నేహం చాలా స్వచ్ఛమైనదని, ఒకరి నుంచి మరొకరికి ఏదో ఆశించి చేసే స్నేహం కాదని, తోడు అవసరమైన సమయంలో ముందుంటామని పేర్కొన్నాడు. తన స్నేహితులు ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, తొలిగా స్పందించి, వారికి చేతనైనంత సాయం చేస్తానని వెల్లడించాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్లో ధోనీ, కోహ్లీ స్నేహం చాలా ప్రసిద్ధి చెందింది. ధోనీ ఆడుతున్న సమయంలో కెప్టెన్ గా కోహ్లీ ఉన్నప్పటికీ, ధోనీపైనే ఎక్కువగా నమ్మకం ఉంచి , అతని సలహాలు సూచనలు పాటించేవాడని నిపుణులు పేర్కొంటారు. భారత్ తరపున అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో కోహ్లీ ఒకడు. సౌరవ్ గంగూలీ తర్వాత జట్టుకు దూకుడు నేర్పి, మూడు ఫార్మాట్లలోనూ నెం.1 గా నిలిపిన ఘనత అతని సొంతం. ఇక వచ్చేనెల 22 నుంచి ప్రారంభం కాబోయే, ఐపీఎల్ 2025కి ధోనీ సిద్ధమవుతున్నాడు. తను చెన్నై సూపర్ కింగ్స్ తరపున బరిలోకి దిగబోతున్నాడు. ప్రస్తుతం కోహ్లీ.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయ్ లో ఉన్నాడు. తను వచ్చే ఐపీఎల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరపున బరిలోకి దిగనున్నాడు.

## పాక్‌తో మ్యాచ్‌లో గాయం!

**ప్రాక్టీస్‌లో పాల్గొనని రోహిత్**




ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటికే సెమీస్ కు వెళ్లిన భారత్.. వచ్చేనెల 2న జరిగే లీగ్ మ్యాచ్ కోసం సన్నాహకాలు స్టార్ట్ చేసింది. న్యూజిలాండ్ తో దుబాయ్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ ప్రాక్టీస్ సెషన్లో చురుకుగా పాలు పంచుకోకవపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పాక్ తో మ్యాచ్ సందర్భంగా తను తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ఆ గాయం వల్ల తను ప్రాక్టీస్ సరిగ్గా చేయడం లేదా..? అనే సందేహాలు ముసురుకుంటున్నాయి. ఇక కివీస్ మ్యాచ్ కోసం భారత ఆటగాళ్లు చెమటోడుస్తున్నారు. కింగ్ విరాట్ కోహ్లీ తన సహజ ధోరణిలో కఠోరంగా శ్రమించాడు. ముఖ్యంగా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాను ఎదుర్కొన్నాడు. అలాగే టీమ్ లోని మిగతా పేసర్లను కూడా ఎదుర్కొన్నాడు. పాక్ తో మ్యాచ్ లో అజేయ సెంచరీ (100 నాటౌట్) తో సత్తా చాటిన కోహ్లీ.. సెమీస్ కు ముందు కివీస్ తో మ్యాచ్ లోనూ అదే తరహా సత్తా చాటాలని భావిస్తున్నాడు. పాక్ తో మ్యాచ్ లో బౌలింగ్ చేయడంలో ఇబ్బంది పడిన వెటరన్ పేసర్ మహ్మద్ షమీ.. ప్రాక్టీస్ సెషన్ లో ఉత్సాహంగా కనిపించాడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేయడానికి ప్రయత్నించాడు. అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా కూడా ఫుల్లు జోష్ లో కనిపించారు. ఇక రోహిత్ విషయానికొస్తే తను హెడ్ కోచ్ గౌతం గంభీర్ తో చర్చిస్తూ కనిపించాడు. అలాగే కాసేపు షాడో బ్యాటింగ్ చేసిన హిట్ మ్యాన్.. ప్రాక్టీస్ లో ఎక్కువగా గడపలేదు. మిగతా ప్లేయర్లు ఫుట్ బాల్ ఆడటంతోపాటు, రన్నింగ్ ప్రాక్టీస్, చిన్న చిన్న కసరత్తులు చేస్తూ కనిపించారు. టోర్నీలో సూపర్ ఫామ్ లో ఉన్న స్టార్ ఓపెనర్ శుభమాన్ గిల్ ప్రాక్టీస్ రాలేదు. మ్యాచ్ కు ఇంకా మూడురోజులు సమయం ఉండటంతో తను విశ్రాంతి తీసుకున్నాడేమోనని పలువురు భావిస్తున్నారు. మెగాటోర్నీ ప్రారంభానికి ముందు స్వదేశానికి వెళ్లిన బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తాజాగా జట్టుతో కలిశాడు. వ్యక్తిగత కారణాలతో ఈనెల 18న తను సౌతాఫ్రికాకు వెళ్లాడు. అయితే పనులు ముగించుకుని జట్టుతో కలిసి, ఆటగాళ్ల ప్రాక్టీస్ ను పర్యవేక్షించాడు. అలాగే గంభీర్ తో కలిసి చర్చిస్తూ కనిపించాడు. స్థానిక ఐసీసీ అకాడమీలో ప్రాక్టీస్ నిర్వహించిన భారత ఆటగాళ్లు ఉత్సాహంగా కనిపించారు. ఇక కివీస్ తో మ్యాచ్ లో గెలిస్తే గ్రూపు లో అగ్రస్థానంలో నిలుస్తుంది. సెమీస్ కు ముందు ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం పెంచుకునేందుకు ఇది ఉపకరించగలదని నిపుణులు వ్యక్తం చేశారు.



## ఇంగ్లండ్‌పై విజయంతో ఆఫ్ఘనిస్థాన్‌లో సంబరాలు


క్రికెట్‌లో ఏ టీమ్ అయినా అసాధారణ విజయం సాధిస్తే.. ఆ దేశపు క్రికెట్ అభిమానులు సంబురాలు చేసుకోవడం కామన్. ఇండియాలో మన టీమ్ పాకిస్థాన్‌పై గెలిస్తే, వరల్డ్ కప్ లాంటి బిగ్ ఈవెంట్స్ గెలిస్తే దేశంలో సంబురాలు చేసుకుంటారు జనం. కానీ, ఆఫ్ఘనిస్థాన్‌లో మాత్రం బుధవారం రాత్రి పెద్ద ఎత్తున్న సంబురాలు జరిగాయి. ఆ దేశపు పట్టణాల్లోని గల్లీ గల్లీ దద్దరిల్లింది. జనమంతా రోడ్లపైకి వచ్చేశారు. బైకులు, ఆటోలతో స్టంట్లు వేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తి చేశారు. కొన్ని చోట్ల బాణాసంచా కూడా కాల్చారు. ఇదంతా ఎందుకు జరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్ఘాన్ జట్టు ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. ఇది కేవలం గ్రూప్ మ్యాచ్ అయినప్పటికీ.. ఇంగ్లండ్ లాంటి ఒక స్ట్రాంగ్ టీమ్‌పై గెలుపు వారికి ఎనలేని సంతోషాన్ని ఇచ్చింది. అది కూడా హై స్కోరింగ్ గేమ్‌లో చివరి వరకు నరాలు తెగే ఉత్కంఠ మధ్య అద్భుతమైన విజయం అందుకోవడంతో ఆఫ్ఘాన్‌లోని క్రికెట్ అభిమానులంతా రోడ్లపైకి వచ్చిన సంబురాలు చేసుకున్నారు. వాటికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ల రూలింగ్ నడుస్తున్న విషయం తెలిసిందే. తాలిబన్లు ఇలాంటి సంబురాలకు వ్యతిరేకం అయినా కూడా క్రికెట్ అభిమానులను వాళ్లు అడ్డుకోలేకపోయారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 325 పరుగులు చేసింది. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ 146 బంతుల్లో 12 ఫోర్లు 6 సిక్సులతో 177 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడాడు. అలాగే కెప్టెన్ షాహిదీ 40, అజ్మతుల్లా ఒమర్జాయ్ 41, సీనియర్ ప్లేయర్ నబీ 40 పరుగులతో రాణించడంతో ఆఫ్ఘాన్ భారీ స్కోర్ చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ , లివింగ్‌స్టన్ 2, ఓవర్టన్, ఆదిల్ రషీద్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇక భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే అజ్మతుల్లా, నబీ భారీ షాక్ ఇచ్చారు.ఓపెనర్ ఫిలిప్ సాల్ట్, వన్‌డౌన్‌లో వచ్చిన స్మిత్‌లను వెంటవెంటనే అవుట్‌చేశారు. దీంతో ఇంగ్లండ్ కేవలం 30 పరుగులకే 2 వికెట్ల కోల్పోయింది. ఆ తర్వాత సీనియర్ బ్యాటర్ జో రూట్ ఇన్నింగ్స్‌ను నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. ఓపెనర్ బెన్ డకెట్‌తో కలిసి 50కి పైగా పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. ఆ తర్వాత వరుస విరామాల్లో ఇంగ్లండ్ వికెట్లు కోల్పోతూ వచ్చింది. ఇక ఎండ్‌లో జో రూట్ క్రీజ్‌లో పాతుకపోయినా.. మరో ఎండ్‌లో బ్రూక్, బట్లర్ రాణించినా ఎక్కువ సేపు నిలబడలేకపోయారు. చివర్లో ఓవర్టన్ 32 పరుగులతో రాణించినా కీలక సమయంలో అవుట్ కావడంతో ఆఫ్ఘాన్ మరింత పట్టు బిగించింది. మొత్తం ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 317 పరుగులకు ఆలౌట్ అయింది. ఆఫ్ఘాన్ 8 పరుగుల తేడాతో విజయం సాధించి, ఛాంపియన్స్ ట్రోఫీలో చరిత్ర సృష్టించింది. ఆఫ్ఘాన్ బౌలర్లలో అజ్మతుల్లా 5, మొహమ్మద్ నబీ 2, ఫరూఖీ, రషీద్ ఖాన్, గుల్బద్దీన్ నైబ్ చెరో వికెట్ తీసుకున్నారు.

## చీరకట్టులో మెరిసిన మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్

మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ముద్దుగుమ్మల్లో అనుపమ పరమేశ్వరన్ క్రేజే వేరు. ఈ చిన్నది తక్కువ సమయంలోనే విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన అఆ సినిమాలో నటించింది. ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించి మెప్పించింది అనుపమ. ఆతర్వాత ఈ బ్యూటీ క్రేజ్ పెరిగిపోయింది. సోలో హీరోయిన్ గా నటించిన సినిమాలన్నీ సూపర్ హిట్‌గా నిలిచాయి. యంగ్ హీరోలందరి సరసన నటించిన ఈ వయ్యారి తెలుగులో స్టార్ హీరోయిన్ క్రేజ్ ను సొంతం చేసుకుంది. అయితే అనుపమ పరమేశ్వరన్ ఇప్పటివరకు రొమాంటిక్ సీన్స్ లో నటించలేదు. అలాగే బోల్డ్ గానూ కనిపించలేదు. మొన్నామధ్య మాత్రం రౌడీ బాయ్స్ సినిమాలో లిప్ లాక్ తో షాక్ ఇచ్చింది. దాంతో అభిమానులంతా అవాక్ అయ్యారు. అనుపమ ఇలా లిప్ లాక్ తో రెచ్చిపోయిందేంటి అంటూ ఆశ్చర్యపోయారు. ఇక ఇప్పుడు సిద్దూ జొన్నలగడ్డ హీరోగా నటించిన టిల్లు స్క్వేర్ సినిమాలో హీరోయిన్ గా చేసింది అనుపమ. అయితే ఈ సినిమాలో అనుపమ మునుపెన్నడూ లేని విధంగా బోల్డ్ గా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం అనుపమ లేడీఓరియేంటేడ్ సినిమాలు చేస్తుంది. అలాగే సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ చీరకట్టులో కొన్ని ఫోటోలు షేర్ చేసింది . ఈ ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి.

## కాయలోహర్ జాతకం మారిపోయింది!



మూడేళ్ళ క్రితం శ్రీవిష్ణు మూవీ ‘అల్లూరి’లో నటించిన కాయదు లోహర్ తాజాగా ‘రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్’ మూవీతో మరోసారి తెలుగువారిని పలకరించింది. ఈ సారి ఈ మూవీని తెలుగువాళ్ళు బాగానే ఆదరించారు. తమిళ డబ్బింగ్ సినిమా అయినా... గత వారం విడుదలైన సినిమాలలో కాస్తంత ఆదరణ దీనికే లభించింది. దాంతో కాయదు లోహర్ పై మన నిర్మాతలు దృష్టి సారించారు. మరీ ముఖ్యంగా కాయదు తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్ట్ కు సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని డైరెక్ట్ గా కాయదు చెప్పలేదు కానీ ఓ తెలుగు సినిమాలో తనకు ఛాన్స్ లభించిందని తెలిపింది. ఈశాన్య భారత్ లో పుట్టిన కాయదు లోహర్ పెరిగింది పూణేలో. అయితే ఇప్పటికే అమ్మడు దక్షిణాది చిత్రాలను చుట్టేసింది. ఏ భాషా చిత్రంలో నటించానా ఆ భాషను నేర్చుకోవడానికి కాయదు గట్టిగా ప్రయత్నిస్తుంది. అలా ఇప్పటికే చక్కగా తమిళం మాట్లాడేస్తోంది. తెలుగులో ‘అల్లూరి’లో నటించే సమయంలో కాస్తంత మన భాషనూ అర్థం చేసుకునే స్థితికి చేరింది. ఇప్పుడిప్పుడే క్యూట్ క్యూట్ గా తెలుగు పదాలను పలుకుతోంది. ఇంతకూ విషయం ఏమంటే... విశ్వక్ సేన్‌హీరోగా కె.వి. అనుదీప్ దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ‘ఫంకీ’ మూవీలో కాయదు ఛాన్స్ దక్కించుకుంది. ఇవాళ సితార ఎంటర్ టైన్ మెంట్ సంస్థలోకి ఏ హీరోయిన్ అయినా అడుగుపెడితే... వాళ్ళ జాతకం మామూలుగా ఉండటం లేదు. వరుసగా అదే బ్యానర్ లో సినిమా ఛాన్సులు దక్కడమే కాదు... కలిసొస్తే... స్టార్ హీరోల పక్కన కూడా అవకాశం లభిస్తుంటుంది. అంత గొప్ప ఛాన్స్ దక్కడం పట్ల కాయదు ఫుల్ ఖుషీలో ఉంది.




## టాస్ పడకుండానే రద్దైంది

### వర్షం కారణంగా పాకిస్థాన్- బంగ్లాదేశ్ మ్యాచ్ రద్దు

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా గురువారం పాకిస్థాన్- బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన గ్రూప్ స్టేజ్? మ్యాచ్ వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దైంది. ఇరుజట్లకు చెరో పాయింట్ ఇస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో స్వదేశంలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక టోర్నీలో ఒక్క మ్యాచ్? కూడా నెగ్గకుండానే పాకిస్థాన్ ఇంటిముఖం పట్టింది. అటు బంగ్లాదేశ్?ది కూడా అదే పరిస్థితి. కాగా, డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన పాక్ ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్?కూడా నెగ్గకుండా ఇంటిబాట పట్టడం ఆ జట్టు అభిమానులకు ఘోర అవమానకరం. టోర్నీలో తొలి రెండు మ్యాచ్?ల్లో న్యూజిలాండ్, భారత్?తో ఆడిన పాక్ చిత్తుగా ఓడింది. దీంతో ఇప్పటికే సెమీస్ రేస్ నుంచి నిష్క్రమించిన పాక్, ఆఖరి మ్యాచ్?లోనైనా నెగ్గి సొంత అభిమానుల ముందు పరువు కాపాడుకోవాలని భావించింది. వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. కొంత సమయం తర్వాత వర్షం తగ్గినా, ఔట్ ఫీల్డ్ చిత్తడిగా ఉండడం వల్ల మ్యాచ్ నిర్వాహణ సాధ్యం కాలేదు. దీంతో అంపైర్లు మ్యాచ్ రద్దు చేశారు.

# చిత్రోదయం

## రజనీకాంత్ సరసన పూజా హెగ్డె ఫిక్స్

### అధికారికంగా తెలిపిన కూలీ మూవీ టీం

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ ‘కూలీ’. నాగార్జున, శ్రుతిహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రధారులు. ఆ సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! అయితే ఇప్పుడు ఈ చిత్రంలో పూజా ఫిక్స్ అయ్యారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా తెలిపింది. దీనికి సంబంధించి ఓ ప్రీ లుక్ పోస్టర్ విడుదల చేసి ఈ స్టార్ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టాలంటూ పోస్ట్ పెట్టింది. తాజాగా ఆ ప్రీ లునిక్ పోస్టర్ పూజా హెగ్డేదేనంటూ ఖరారు చేశారు. ఇందులో పూజా ఇందులో కీలక పాత్రలో నటించను న్నారా, ప్రత్యేక గీతంలో కనిపించనున్నారా అనేది తెలియాల్సి ఉంది. అనిరుధ్ ఈ సినిమాకు ‘జైలర్’లోని ‘కావాలయ్యా’ పాట తరహాలో ఓ ప్రత్యేక గీతాన్ని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో.. రజనీ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. ఆమిర్‌ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు ఆగస్టులో రిలీజ్ చేసే అవకాశం ఉంది.

## మా పుట్టబోయే పిల్లలపై కామెంట్స్ చేస్తున్నారు : ప్రియమణి



ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ వరుస అవకాశాలు దక్కించుకుం టోంది అందాల తార ప్రియమణి . దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ ప్రియమణికి మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా మారిపోయింది.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటి.. వివాహం అనంతరం ఎదురైన అనుభవాలను పంచుకుంది. మతాంతర వివాహం కారణంగా తాను లవ్ జిహాద్ ఆరోపణలను ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. తనకు పుట్టబోయే బిడ్డల గురించి కూడా అనవసరంగా కామెంట్స్ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. 2017లో ప్రియమణి ఈవెంట్ ఆర్గనైజర్ అయిన ముస్తఫా రాజ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. 2016లో వీరి నిశ్చితార్థం జరిగింది. నిశ్చితార్థం జరిగిన నాటి నుంచి తనపై విమర్శలు ఎక్కువయ్యాయని ప్రియమణి తెలిపింది. ‘ఎనిమిదేళ్ల క్రితం మా వివాహం అయ్యింది. ఇప్పటికీ మా పెళ్లి విషయంలో ట్రోల్స్ చేస్తూనే ఉన్నారు. 2016లో నిశ్చితార్థం జరిగింది. ఈ ఆనందకరమైన విషయాన్ని అందరితో పంచుకోవాలనుకున్నా. ఇది తెలిసి అంతా సంతోషిస్తారని అనుకున్నా.



బదులుగా నాపై అనవసరమైన ద్వేషం ప్రారంభమైంది. లవ్ జిహాద్ ఆరోపణలు వచ్చాయి. ఆ ద్వేషం ఎక్కడి వరకూ వెళ్లిందంటే.. మాకు పిల్లలు పుట్టాక వారు ఐసిస్‌లో చేరతారని చెప్పేంత వరకూ వెళ్లింది. ఆ కామెంట్స్ ఎంతగానో బాధించాయి. నేను మీడియా పర్సన్‌ను కాబట్టి విమర్శలను పట్టించుకోను. కానీ నా భర్తపై అలాంటి కామెంట్స్‌తో ఎందుకు దాడి చేస్తున్నారు..? నా భర్త గురించి వివరాలకు కూడా మీకు తెలీవు. కానీ కామెంట్స్ మాత్రం చేసేస్తారు. ఇప్పటికీ నేను నా భర్తతో దిగిన ఫొటోను పోస్ట్ చేస్తే.. పదిలో తొమ్మిది కామెంట్స్ మా పెళ్లి మీదనే ఉంటాయి. వాటి వల్ల బాధపడాల్సి వస్తోంది’ అని ప్రియమణి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఛాంపియన్ ట్రోఫీ 2025లో మరో వివాదం

### ఒక ప్రేక్షకుడిని స్టేడియం నుంచి లాక్కెళ్ళిన భద్రతా సిబ్బంది

పాకిస్థాన్ లో జరుగుతున్న ఛాంపియన్ ట్రోఫీ 2025లో మరో వివాదం తలెత్తింది. భద్రతా సిబ్బంది ఒక ప్రేక్షకుడిని స్టేడియం నుంచి బయటకు లాక్కెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ అభిమాని లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో భారత్ జెండాను ఊపాడని తెలిసింది. ఈ సంఘటన ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా చోటుచేసుకుంది. అంటే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ కు కేవలం ఒక రోజు ముందు జరిగింది. ఇదిలా ఉండగా.. రావల్పిండి స్టేడియంలో న్యూజిలాండ్-బంగ్లాదేశ్ మ్యాచ్ సందర్భంగా ఒక ప్రేక్షకుడు మైదానంలోకి ప్రవేశించినప్పుడు జరిగిన భద్రతా లోపాన్ని కూడా పీసీబీ గమనించింది. భద్రతా కారణాల దృష్ట్యా భారత్ పాకిస్థాన్ లో ఆడడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆడే మ్యాచ్ లను దుబాయ్ లో నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఆతిథ్య జట్టు పాకిస్థాన్ ఇప్పటికే నిష్క్రమించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609